జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 26 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### మన సంస్కృతి, నాగరికత..

## దేశానికి పునాది వంటివి



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారు
- మేథో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారు
- ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోంది

**అమరావతి**

మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేథో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే - మిగతా3లో



## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు
- శీతాకాల సమావేశాల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి
- ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది
- త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం

# రాష్ట్రంలో ఇక 29 జిల్లాలు

- మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం చంద్రబాబు ఆమోదం...
- ఏపీలో మరో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆమోదం
- పోలవరం, మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా నూతన జిల్లాలు
- రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్వి భజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. మార్కాపురం, మదనపల్లెతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిపాదనలను త్వరలో కేబినెట్ సమావేశంలో చర్చించి, ఆమోదం పొందాక అధికారికంగా - మిగతా3లో

# నేనున్నాను..

## పులివెందుల ప్రజాదర్బార్‌లో వైఎస్ జగన్



వరుస తుపాన్లు, వర్షాలతో తాము అల్లాడిపోతున్నా చంద్రబాబు ప్రభుత్వం నుంచి కనీస సాయం కూడా అందడం లేదు

మేం సీట్లు కోల్పోయాం: వైద్య విద్యార్థులు

కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకం

పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన వైఎస్ జగన్..

**వైఎస్సార్**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాకతో పులివెందుల జనసందోహంగా మారింది. భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ.. - మిగతా3లో

## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

- బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని
- బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పా
- 'అక్రమ బంగ్లాదేశీయులను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తున్నారు
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ





## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు

- ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారు
- ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నాం
- ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్

### ' ఆప్కో'లో సంక్రాంతి వరకు

# ఆఫర్

40 శాతం డిస్కౌంట్ కు చేనేత అమ్మకాలు

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**అమరావతి**

ఆప్కో అమ్మకాల్లో సంక్రాంతి వరకు ఆఫర్ కొనసాగిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆప్కో షో రూమ్ ల ద్వారా 40 శాతం డిస్కౌంట్ కు చేనేత వస్త్రాలు విక్రయించనున్నట్లు మారుతున్న అభిరుచుల దృష్ట్యా ప్రజల్లోనూ చేనేత వస్త్రాల వినియోగంపై మక్కువ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాలను 40 శాతం డిస్కౌంట్ పై విక్రయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో డిస్కౌంట్ అమ్మకాలు వచ్చే సంక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు - మిగతా3లో

# కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



- తాజాగా 28 మంది సరెండర్
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు

# ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం.

**రాయచోటి నవంబర్ 25 ప్రజా జ్యోతి** కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర, రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వెంగళరావు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు,పరిశీలకులు వెంగళరావు గారు తదితరులు.తెలుగుదేశం పార్టీలో ఇటీవల కాలంలో మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. రాయచోటి నియోజవర్గంలోని ఆరు మండలాలలో పదవులు చేపట్టిన వారి చేత తెలుగుదేశం పార్టీ ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో ప్రజాసేవాభావంతో నిరంతరం పాటుబడుతూ నిస్వార్థం, అవినీతి- అక్రమాలకు పాల్పడకుండా దీక్షాదక్షతలతో, అంకితభావంతో తెలుగుదేశం





పార్టీ ప్రతిష్టను ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తూ పార్టీ మరియు ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు నా వంతు కర్తవ్యాన్ని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని మండల, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ ల చేత ప్రమాణస్వీకారం చేయించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి బలం..బలగం కార్యకర్తలే యువత తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం లాంటిది.తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు సముచిత స్థానం కల్పిస్తారు అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నా విజయానికి వెంట నడిచిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, యువత, మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# పరిచయం మాది...పరిశీలన మీది అంటూ పెళ్ళికొడుకులను మోసం చేస్తున్న "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు...

నిర్వాహకులు: ఆర్.నాగేశ్వరరావు,శ్రీనివాసరావు,సి. హెచ్. చైతన్య...!!

ఇప్పటికీ ఎంతోమందికి టోకరా!

పెళ్లిళ్ల బ్రోకర్లు...నమ్మి మోసపోయిన వైనం..!

ముందుగా డబ్బులు తీసుకొని... మొహం చాటు వేస్తున్న పెళ్లిళ్ల బ్రోకర్లు..!

మధ్యవర్తిత్వం చేసిన వ్యక్తుల ఫోన్ స్విచ్ ఆఫ్..!

'పెళ్లి కాని ప్రసాద్'లనే టార్గెట్ చేస్తున్న మోసగాళ్లు..!

పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు...!

**తిరువూరు:(నవంబర్ 25, ప్రజా జ్యోతి రిపోర్టర్):**గతంలో పెళ్లంటే... పెద్దలు కూర్చుని బంధువర్గాల్లో ఈడు, జోడు చూసి సంబంధం కుదుర్చేవారు. ఎక్కువగా బంధువర్గాల్లోని అమ్మాయిలతోనే వివాహం జరిపించేవారు. కానీ ప్రస్తుత కాలంలో అమ్మాయిలు దొరకడం కష్టంగా మారింది. ఫలితంగా 30 ఏళ్లు దాటి.. 40 ఏళ్లకు సమీపిస్తున్నా.. పెళ్లి సంబంధాలు వెతుకుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. దీంతో 'పెళ్లి కాని ప్రసాద్' లను లక్ష్యంగా చేసుకుని కొందరు మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు అయినా... రింగ్ సెంటర్, వి.యం. బంజర్, ఖమ్మం జిల్లా, నెలకొని వున్నా "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో " నిర్వాహకులు. ..ఆర్.నాగేశ్వరరావు ఊరు (మండాదిపాడు),సి. హెచ్. చైతన్య, పి.శ్రీనివాసరావు ఊరు (విసన్నపేట) అనే నిర్వాహకులు పెళ్లి సంబంధాల పేరుతో.... పెళ్లి కొడుకుల తల్లిదండ్రులను మోసం చేస్తూ... అధిక మొత్తం లో డబ్బులు వసూళ్లు చేస్తూ.... డబ్బులు తీసుకున్నకా వీళ్ళు మొహాల్లు చాటు వేస్తూ.... ఫోన్లు స్విచ్ ఆఫ్ చేస్తూ.... పెళ్లి కొడుకులకు టోకరా పెడుతున్న "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు అని పలువురు పెళ్లి కొడుకుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ"లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు పెళ్లి పేరుతో అధిక మొత్తంలో




డబ్బులు తీసుకుంటూ... సమాధానం చెప్పకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి యువకుల తల్లిదండ్రులు లను ఇదే పనిగా మోసం చేస్తుండటం గమనార్హం..!!!వయసు మీరితే మోసపోయినట్లే.. అప్పట్లో అబ్బాయిలకు 21, అమ్మాయిలకు 18 ఏళ్లు నిండితేనే వివాహం జరిపించే వాళ్లు. అయితే ప్రస్తుతం ఉద్యోగాల వేటలో పడి 30 ఏళ్లు దాటినా పెళ్లి సంబంధాలు చూడటానికి యువకులు మొగ్గు చూపటం లేదు. ఆ తర్వాత ఏదో ఉద్యోగం లభించాక పెళ్లి సంబంధాలకు వెళ్తే... అమ్మాయిల కోర్కెల చిట్టా చూసి ఖిన్నులవుతున్నారు. రూ. లక్షల్లో జీతంతో పాటు అత్తమామ బాదరబందీ ఉండకూడదంటూ షరతులు పెడుతున్నారు. దీంతో యువకులు నచ్చిన భాగస్వామి కోసం మ్యారేజీ బ్యూరోలను సంప్రదిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని"లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు



మధ్యవర్తులు ఇతర అమ్మాయిలను ఒప్పించి.. ఒకటి,రెండు నెలల పాటు కాలయాపన చేసి.. ఆలోపు డబ్బులు, ఆస్తులు లాగేసుకుని పరారవుతున్నారు.ఈ "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు ముగ్గురు వ్యక్తులకు,పెళ్ళికొడుకులు పెళ్లి సంబంధాల కోసం డబ్బులు ఇచ్చారా.... మీ డబ్బులు గల్లంతయినట్టే... ఇప్పటికే "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో "నిర్వాహకులు కొంతమంది దగ్గర డబ్బులు తీసుకొని మొహం చాటేస్తూ.... బడాయి చేస్తున్నారని, ఈ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులపై కొంతమంది పెళ్లి కొడుకుల తల్లిదండ్రులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తున్నారని, పలువురు పెళ్లి కొడుకుల తల్లిదండ్రులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. "లైఫ్ వధూవరుల మ్యారేజ్ బ్యూరో " నిర్వాహకులను నమ్మకుండా... ఇలాంటి మోసగాలను సమాజంలో దరిచేరనియకుండా చూసే బాధ్యత మనందరిదీ....

# భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**డాక్టర్ ప్రతాప్ కడప స్టాఫ్ రిపోర్టర్ :**భారత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది మరియు ఇది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. గతంలో రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా జరుపుకునేవారు మరియు ఈ రోజును సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. 2025 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 76వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాము. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని విదేశాల్లోని భారతీయ పాఠశాలలను నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించింది. మరియు రాజ్యాంగాన్ని ఆ దేశ స్థానిక భాషలోకి అనువదించి వివిధ అకాడమీలు, గ్రంథాలయాలు మొదలైన వాటికి పంపిణీ చేయాలని రాయబార కార్యాలయాలను ఆదేశించింది.

**రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

ఈ రోజున, అన్ని పాఠశాలల్లోని విద్యార్థులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదువుతారు. ప్రతి పాఠశాలలో రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలపై ఉపన్యాసాలు ఇస్తారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించడానికి, నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా పాటించడం ప్రారంభించారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీలో ఆయన ఒక ముఖ్యమైన సభ్యుడు.భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ రూపొందిస్తుంది. రాజ్యాంగ రూపకల్పనకు సంబంధించిన వివిధ పనులను నిర్వహించడానికి భారత రాజ్యాంగ సభ మొత్తం 13 కమిటీలను నియమించింది. 8 ప్రధాన కమిటీలు ఉండగా, మిగిలినవి చిన్నవి.ప్రధాన కమిటీలు మరియు వాటి అధిపతుల జాబితా క్రింద పేర్కొనబడింది:

ప్రధాన కమిటీలు

ముసాయిదా కమిటీ – బిఆర్ అంబేద్కర్ యూనియన్ పవర్ కమిటీ – జవహర్‌లాల్ నెహ్రూ కేంద్ర రాజ్యాంగ కమిటీ – జవహర్‌లాల్ నెహ్రూ ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీ – వల్లభాయ్ పటేల్ ప్రాథమిక హక్కులు, మైనారిటీలు మరియు గిరిజన మరియు మినహాయించబడిన ప్రాంతాలపై సలహా కమిటీ – వల్లభాయ్ పటేల్. విధాన నియమాల కమిటీ – రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రాల కమిటీ (రాష్ట్రాలతో చర్చల కమిటీ) – జవహర్‌లాల్ నెహ్రూ స్టీరింగ్ కమిటీ – రాజేంద్ర ప్రసాద్ లా డే 1979 వరకు న్యాయ దినోత్సవాన్ని జరుపుకోలేదు. డాక్టర్ ఎల్.ఎం. సింఘ్వి నేతృత్వంలోని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నవంబర్ 26ని న్యాయ దినోత్సవంగా పాటించాలని నిర్ణయించినప్పుడు ఇది జరిగింది.

**ఈ రోజును లా డేగా పాటించడానికి ప్రధాన కారణాలు:**

దేశ చట్టం మరియు న్యాయాన్ని అంచనా వేయడానికి బార్ అసోసియేషన్ మరియు బెంచ్ మధ్య ఆరోగ్యకరమైన సంబంధాన్ని ఏర్పరచడానికి న్యాయ వ్యవస్థను మరియు దాని స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేయడానికి. న్యాయవాద వృత్తి స్వేచ్ఛను జరుపుకోవడానికి ప్రజలకు విలువైన నమ్మక వనరులైన చట్టం మరియు న్యాయ వ్యవస్థను రూపొందించడానికి న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని నెలకొల్పడం. న్యాయ వ్యవస్థలో ఎలాంటి అన్యాయాన్ని నిరోధించడానికి ఈ ప్రాథమిక నియమాలు చట్ట నియమావళితో ప్రజాస్వామ్య పర్యవేక్షణను నిర్ధారించడానికి రూపొందించబడ్డాయి.

**భారత రాజ్యాంగం గురించి వాస్తవాలు**




రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 17 రోజులు పట్టింది. రాజ్యాంగ సభలో 299 మంది సభ్యులు ఉన్నారు మరియు 15 మంది మహిళలు ఉన్నారు మరియు 1949లో రాజ్యాంగం ఆమోదించబడినప్పుడు, చివరికి 284 మంది సభ్యులు దానిపై సంతకం చేశారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభకు చైర్మన్‌గా ఉన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకుని విజ్ఞానవంతులై శాస్త్రవేత్తలుగా రాణించాలని హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్, వైస్ చైర్మన్ డా. మంజూర్ హుస్సేన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ అన్నారు. మంగళవారం కాశినాయన మండలంలోని వంకమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంఈఓ 1 మహమ్మద్ షఫీ, ఎంఈఓ 2 నిర్మల తో కలిసి వారు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. 50వేల రూపాయల విలువగల పుస్తకాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి చక్కగా చదువుకోవడమే మార్గమన్నారు. జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద తదితర మహానుభావులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకొని అభివృద్ధి బాటలో సాగాలన్నారు. విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న ఆకాంక్షతోనే పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రతి పుస్తకాన్ని తప్పకుండా చదవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణిరాజకుమార్, డా. మంజూర్ హుస్సేన్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు సభలో ధైర్యంగా మాట్లాడటం బాల్యం నుండే అలవర్చుకోవాలన్నారు. సంస్కృత శ్లోకంతో సమావేశంలో ఆకట్టుకున్న గాయత్రికి నగదు బహుమతిని ఇచ్చి వారు ప్రోత్సహించారు. పలువురు బాలికలచే సమావేశంలో మాట్లాడించి వారిని అభినందించారు. అనంతరం హెచ్ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో డా. ఫణి రాజకుమార్, డా.మంజూర్ హుస్సేన్ లను సన్మానించారు. ఈ సమావేశానికి ముందు వారు గత ఏడాది రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చంద్రశేఖర్, దాదా పీర్, మహేష్ కుమార్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి, ఖదీర్ బాష, శ్రీనివాసులు, గురెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రకళ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నెంబర్లతో జిల్లా కలెక్టర్ పేరు మీద వాట్సఅప్ ఖాతా



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నకిలీ నెంబర్ తో కడప జిల్లా కలెక్టర్ పేరు మీద వాట్సాప్ ఖాతాను సృష్టించి మోసాలకు పాల్పడుతున్న వారిని ప్రజలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరో తెలియని ఒకరు జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సాప్ ఖాతాను క్రియేట్ చేసినట్లు తమ కార్యాలయం దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఖాతా జిల్లా కలెక్టర్ ది కాదని స్పష్టం చేస్తూ జిల్లా కలెక్టర్ ఫోటోలు వాడి ఇతరులను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానస్పదంగా ఫేక్ ఐడీతో మెసేజ్ లు, రిక్వెస్ట్‌లు వస్తే ఆమోదించకూడదన్నారు. జిల్లా కలెక్టర్ కేడర్ అలాగే వారి పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఐడీలు సృష్టించి మెసేజ్‌లు చేస్తే స్పందించకూడదన్నారు. ఇలాంటి ఫేక్ హ్యాకర్లపై కేసు నమోదు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు తెలిపారు.

## మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్**

**కోరుట్ల :** మహిళాభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ అన్నారు.మంగళవారంమండలంలోని అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదికలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ హాజరయ్యారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆద్వర్యంలో నియోజకవర్గంలో 2766 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 58 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు.మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం జరిగిందని తెలిపారు.వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం

జగిత్యాల : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు.. మంగళవారం ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన

# అన్నదాతకు లబ్ధి చేకూర్చేందుకే రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్న:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** అన్నదాతలకు లబ్ధి చేకూర్చేందుకే రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.మంగళవారం గుంతకల్లు మండలం గొల్లలదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్ర మానికి గుంతకల్లు నియోజక వర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతన్నలను దృష్టిలో పెట్టుకొని రైతన్నలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 2000 రూపాయలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపా యలు రెండు కలిపి ఆంధ్రప్రదే శ్ రైతుల ఖాతాలు 7000 రూపాయలు జమ చేశారు. అన్నదాత సుఖీభవ రెండో విడతంలో భాగంగా రైతులు 646,85,838 మంది రైతులకు ఖాతాలో 6,310 కోట్ల రూపా యలు జమ చేశారు.అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు చేయడానికి ఒక మూడు రోజుల క్రితం గుత్తి మండలంలో వ్యవసాయం మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు మార్కెట్ ప్రారంభం చేయడం జరిగినది.క్వింటాం 8110 రూపాయలుగా కొనుగో లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అతి తొందరలో నే మన గుంతకల్లు మండలం లో కూడా వ్యవసాయ మార్కె ట్ యార్డులో మార్కెట్ ప్రారంభం చేయడం కూడా జరుగుతుంది.కాబట్టి రైతు లందరూ ఈ అవకాశం సద్వి నియోగం చేసుకోవాలి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండో విడతలో భాగంగా రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ జమ చేయడంతో గొల్లలదొడ్డి గ్రామంలో ప్రజలతో అన్నదాత సుఖీభవ గురించి వివరించడం జరిగినది.అలాగే రైతులను ఆదుకునే ప్రభుత్వం ఏకైక ప్రభుత్వ మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల తాసిల్దార్ రమాదేవి, గుంతకల్లు మండల ఎంపీడీవో, గుంతకల్లు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు ప్రభుత్వ అధికారులు గుంతకల్లు పట్టణం మరియు గుంతకల్లు మండల ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు, గొల్లలదొడ్డి గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగినది.

# క్రిష్ణగిరి మోడల్ స్కూల్ ను సందర్శించిన డీఈవో శ్యాముల్ గారు





**కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 ( ప్రజాజ్యోతి న్యూస్ )**కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం స్థానిక మోడల్ స్కూల్ ను మంగళవారం రోజు ఉదయం డీఈవో శ్యాముల్ పాల్ సందర్శించారు. ఈ సన్నివేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు డివో శ్యాముల్ పాల్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సన్నివేశంలో పాఠశాల ప్రేయర్ సమయం నందు విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు తెలిపి ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మిన్న అనే నినాదాన్ని తెలిపి ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తో మెలిగి ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు ఉత్తమ పేరు తీసుకురావాలని, చదువు తోపాటు ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నతా స్థాయికి ఎదగాలని తెలిపారు. తదుపరి ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టికలను పరిశీలించ సాగారు. ఈ సన్నివేశంలో శ్యామల పాల్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ప్రేయర్ కు విద్యార్థినీ విద్యార్థులు మేలిగినారనీ సంతృప్తి చెంది అందరికీ అభినందనలు తెలిపారు. తదుపరి ఏడవ తరగతి విద్యార్థి బి రేవంత్ నాయుడు వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రలేఖనంను పరిశీలించి ఆ విద్యార్థిని డీఈవో శ్యాముల్ పాల్ మరియు ప్రిన్సిపాల్ నిర్మల కుమారి అభినందించారు.

# వెల్దుర్తి బీసీ బాలికలవసతి గృహ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి.

అనంత సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనంత అనిల్

**కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 ( ప్రజాజ్యోతి న్యూస్ )**కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి బీసీ బాలికలవసతి గృహ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ చేతనైనంత సహాయం చెయ్యాలని అనంత సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనంత అనిల్ కోరారు. హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు వెల్దుర్తి బీసీ బాలికలవసతి గృహం గురించి ఆయనకు తెలియజేసి ఆయనను బీసీ బాలికలవసతి గృహ సందర్శనకు తీసుకొని వచ్చారు. వెల్దుర్తి బాలికల వసతి గృహాన్ని అణువణువునా సందర్శించిన అనంత అనిల్ కుమార్ బీసీ బాలికలవసతి గృహ అధికారిణి గిరిజా దేవి విద్యార్థినీల వసతుల కల్పన కోసం చేస్తున్న కృషికి ఆమెను ఎంతగానో అభినందించారు. దాదాపుగా ఎనిమిది వందల మంది రైతులు రైతు కూలీల పిల్లలు ఇక్కడ వసతి పొందుతు చదువుకొంటున్నారని తెలిసి వారి వసతుల కోసం ఏర్పాటు చేసిన షెడ్డ్ లో బండపరుపు కోసం అనంత సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ : 10016 వసతి గృహ అధికారిణి గిరిజా దేవి కి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వసతి గృహ అధికారిణి గిరిజా దేవి లాంటి అధికారిణి లు చాలా అరుదుగా ఉంటారని ఆమె విద్యార్థినిల కోసం చేస్తున్న కృషిని అభినందించారు. వేగంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలతోపాటు ప్రజల కృషి కూడా అవసరమని ఆయన పిలుపునిచ్చారు ఇటువంటి మంచి పని చేయమని తన దృష్టికి తీసుకు వచ్చిన హరి సింహ నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు.బాలికల వసతి గృహాధికారిణి గిరిజా దేవి మాట్లాడుతూ అనంత అనిల్ కుమార్ చేసిన సహాయం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. బాలికల వసతి గృహంలో జరుగుతున్న అభివృద్ధికి అందరు సహకరించాలని ఆమె కోరుకున్నారు.రాష్ట్రంలోనే ఉత్తమ వసతి గృహంగా తీర్చిదిద్దడానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు.అనంత అనిల్ సహకారం పొందడానికి కారణమైన హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంత సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనంత అనిల్,బిసి బాలికల



వసతి గృహాధికారిణి గిరిజాదేవి, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'అన్నదాత సుఖీభవ'ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా,

యువజన,క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి నవంబర్ 25 ప్రజా జ్యోతి** సంబేపల్లి మండలంలోని పీఎన్ కాలనీ గ్రామపంచాయతీ పరిధి నగరి గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ "గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలై అభివృద్ధి పూర్తిగా స్థంభించిపోయింది. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పునఃప్రారంభమై పరుగులు పెడుతోంది" అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది "ప్రజలకు ఇచ్చిన మాట మా ప్రభుత్వానికి పరమ వ్రతం. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి హామీని వరుసగా అమలు చేస్తోంది. రైతన్నల కోసం రూపొందించిన అన్నదాత సుఖీభవ పథకం ఆ దిశగా పెద్ద అడుగు" అని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి ?20,000 రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఆగస్టు, నవంబర్ నెలల్లో రెండు విడతలుగా 14,000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమానికి శ్రీకారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలన్న లక్ష్యంతో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మంత్రివర్యులను మహిళలు హారతులతో, తిలకంతో ఘనంగా ఆహ్వానించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం వివరాలు తెలియజేశారు. "రైతు సంక్షేమం మా పార్టీ మూల సిద్ధాంతం. మా పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉండటమే రైతుల పట్ల మా అంకితభావానికి ప్రతీక. రైతన్నల



జీవితాల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పథకం అందుతుంది పథకం పొందని రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి, అవసరమైన వివరాలను సమర్పిస్తే తప్పక పథకం ప్రయోజనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, ఆధార్‌బ్యాంకు ఖాతా అనుసంధానం తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సీమ అభివృద్ధి కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఏంపి అవినాష్ రెడ్డికి ఆర్ఎస్ఎఫ్ ఆహ్వానం

ఈ నెల 30న కడప ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం!



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప ఉక్కు పరిశ్రమ, మెడికల్ విద్యను ప్రయివేట్ చేయడం, కడప బెంగళూరు రైల్వేలైన్ పై సమావేశం. రాయలసీమ అభివృద్ధి కోరే ప్రతి ఒక్కరికి ఆహ్వానం.ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్. రాయలసీమ అభివృద్ధి కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఆహ్వానించినట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. మంగళవారం పులివెందుల లోని ఆయన కార్యాలయం లో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం దశబ్దాకాలంగా నిర్మాణ దశలో ఆగిపోయిందని దాని నిర్మాణనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తెచ్చేందుకు, సాధించుకొనేదుకు ఈ సమావేశామని, నిర్మాణం పూర్తతే చదువుకున్న విద్యార్థులు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అదేవిధంగా వైద్య విద్య ను ప్రయివేట్ పరం చేస్తూ పిపిపి విధానం తెచ్చారాని, దీని ద్వారా వైద్య విద్య ఖరీదై పేద, మధ్య తరగతి విద్యార్థులు చదవలేరని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ కళాశాలల్లో వైద్య విద్య చదవ్వాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా పేద మధ్యతరగతి ప్రజలు ఇక్కడ వైద్యం కొనుక్కోవాల్సిన పరిస్థితి అన్నారు. కడప నుండి బెంగళూరు కు రైల్వే లైన్ నిర్మాణం పై మాట్లాడగా, కర్ణాటక రాష్ట్రం లో భూసేకరణ లో పూర్తి నిర్లక్ష్యం వలన రైల్వే లైన్ ను కడప పులివెందుల పుట్టపర్తి రూట్ లోను, ముద్దనూరు, పులివెందుల, ముదిగుబ్బ పుట్టపర్తి రూట్లో బెంగళూరు కు చేయాదనికి ప్రత్తిపాదించారని చెప్పారు. అదేవిధంగా కడప రాయచోటి మదనపల్లి రైల్వే లైనకు భూసేకరణ జరుగుతుంది కాబట్టి ఆవిదంగా రైల్వే లైన్ కు కేంద్రం పై వత్తిడి చేయాలని ఆర్ఎస్ఎఫ్ ఓబులేసు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పై మండిపడ్డ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

గత ఐదేళ్లలో ప్రభుత్వ భూముల్ని దోచేశారు,ఇక మిగిలింది శూన్యం మాత్రమే

జిల్లా కేంద్రంగా రాయచోటిని మారిస్తే రాజీనామాకు సిద్ధం



**రాయచోటి నవంబర్ 25 ప్రజా జ్యోతి** ఆరు నియోజకవర్గాలకు మధ్యలో ఉండటంవల్లే రాయచోటి జిల్లా కేంద్రంగా మారింది మీరు చేసిన గొప్ప ఏంటో! గత ఐదు సంవత్సరాల లో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి మీ సొంత మనుషులకు కట్టబెట్టి,ప్రభుత్వ కార్యాల యాలకు సైతం భూములు లేకుండా దోచేశారు. లక్కిరెడ్డిపల్లి రోడ్డులో కలెక్టర్ కార్యాలయం కు కేటాయించిన 13 ఎకరాల భూమిని మీ బినామీకి అప్పచెప్పిన మాట వాస్తవం కాదా మీ సోషల్ మీడియా ద్వారా మంత్రి పదవి కోసం జిల్లాను అమ్ముకోవడం జరిగిందని ప్రచారం చేస్తున్నారు.గత 20 సంవత్సరములలో ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంత కష్టపడ్డానో జిల్లా కేంద్రం రాయచోటిగా ఉండేందుకో అంత కష్టపడుతున్నాను.సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేసి నాపై, టిడిపి ప్రభుత్వం పై బురద చల్లుతున్నారు.

## రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

చేసిన గాలివీటి సురేందర్ రెడ్డి



**రామాపురం నవంబర్ 25 ప్రజా జ్యోతి** మన ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు గారి ఆదేశానుసారం మన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్, టిడిపి యువ నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డి గారిని ఘనంగా సన్మానించి,హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేసిన రామాపురం మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు.

## బాపట్ల టౌన్‌లో ముమ్మర వెహికల్ చెకింగ్

నేర నియంత్రణకు కఠిన చర్యలు సీఐ రాంబాబు



**బాపట్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరావు ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ పోలీస్ ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. టౌన్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం పట్టణంలో కీలక కూడళ్లలో, ప్రధాన రోడ్లపై విస్తృతంగా వెహికల్ చెకింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించడంతో పాటు ఎన్‌డిపిఎస్ నేరాలు, గంజాయి రవాణా వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానాస్పద ప్రాంతాల్లో విజువల్ పోలీసింగ్‌ను బలోపేతం చేశారు. సీఐ రాంబాబు టౌన్ పరిధిలోని ప్రతి ఏరియాను స్వయంగా పర్యవేక్షిస్తూ, నేర కార్యకలాపాలుచోటుచేసుకోకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజల భద్రత కోసం ఇలాంటి డ్రైవ్‌లు ఇకపై తరచుగా కొనసాగనున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అమ్మగారు







**వెల్దుర్తి రిపోర్టర్ నవంబర్ 25 ( ప్రజాజ్యోతి న్యూస్ )**సీఎం చంద్రబాబు నిర్ణయాలతో ప్రభుత్వ వైద్యం అందక నిర్వీర్యమవుతోందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు విమర్శించారు.వెల్దుర్తి పట్టణంలోని అనకాల వీధి 11 వ వార్డ్ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ నాయకులు రచ్చబండ నిర్వహించారు.కంగాటి శ్రీదేవమ్మ గారు మండల కన్వీనర్ రవిరెడ్డి, సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి సుంకన్న,పార్టీ నాయకులతో కలిసి వీధుల్లో తిరిగి కోటి సంతకాల సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రచ్చబండ వద్ద జనసందోహం మధ్య నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కార్పోరేట్ తరహా వైద్యం అందించాలని,పేద విద్యార్థులు సైతం వైద్య విద్య అభ్యసించాలని గత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి 7 పూర్తిచేసి ప్రారంభించారని గుర్తు చేశారు. మిగిలిన పది కళాశాలలను కూటమి ప్రభుత్వం నిధుల లేమిని సాకు చూపుతూ వాటిని ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.ఆరోగ్యశ్రీని సైతం నిర్వీర్యం చేసిన దుర్మార్గపు ప్రభుత్వమని మండిపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బండ సమీర్ కుమార్ రెడ్డి, ఆర్టిఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి, అనుబంధ సంఘాల పత్తికొండ తాలూకా అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులు, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు...

# బాపట్ల సెంటినరీ బాప్టిస్టు సియోను దేవాలయం 125వ వార్షికోత్సవ పండుగకు ఆహ్వానం

**బాపట్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని సెంటినరీ బాప్టిస్టు సియోను దేవాలయం 125వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 25న ప్రత్యేక సభను నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి తెలిపారు. అసోసియేట్ సంఘ కాపరి రెవ. డి.యం. రాహుల్ దేవ్ అధ్యక్షతన జరగనున్న ఈ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సంఘ కాపరి రెవ. యం. పవిత్ర కుమార్ మాట్లాడుతూ, శతాబ్దం పైచిలుకు చరిత్ర కలిగిన ఈ సంఘం బాపట్ల క్రైస్తవ సమాజానికి ఆధ్యాత్మికంగా, సామాజికంగా విశేష సేవలందించినట్టు పేర్కొన్నారు. 1900లో స్థాపించబడిన ఈ చర్చి బాపట్ల పట్టణంలో తొలి క్రైస్తవ సంఘంగా ఎదిగి, సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందని సంఘ కార్యదర్శి జె. క్రిష్టఫర్ తెలిపారు. ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ జె.ఎస్. హెర్బర్ట్ మాట్లాడుతూ, 1882లో అమెరికా దేశానికి చెందిన రెవ్. బుల్లార్డ్ దంపతులు బడుగు బలహీన వర్గాలను దగ్గరకు తీసుకుని విద్య, వైద్య, ఆహార, పరిశుభ్రత, ఆధ్యాత్మిక మార్గదర్శకత అందించి సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపిన సేవలను స్మరించుకున్నారు. బాపట్లలో బ్యాంకింగ్ వ్యవస్థ, వైద్య






సదుపాయాలు, డ్రైనేజ్, వాటర్ మేనేజ్మెంట్, విద్య, వ్యవసాయ సూచనల అభివృద్ధికి వారు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్. చిట్టిబాబు, ఇస్సాకు, జాన్సన్, యం. రత్నకుమార్, జె. రత్నకుమార్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన నగల వ్యాపారి తనకంటి



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా పొద్దుటూరులో గత నాలుగు రోజుల క్రితం నగల వ్యాపారి అయినా తనికంటి శ్రీనివాసులు అతని సోదరుడు వెంకటస్వామి లను పోలీసులు అన్యాయంగా నిర్బంధించి వారిపై భౌతిక దా డి చేయడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అని పద్మశాలీ అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వద్ది నరసింహులు తెలిపారు. వాణిజ్య కేంద్రం అయిన ప్రొద్దుటూరులో వ్యాపారులపై ఇలాంటి దాడులు పోలీసులే చేయడం వలన వ్యాపారులు భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఉందని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చొరవతో పోలీసుల చర నుంచి వ్యాపారస్తులను సురక్షితంగా బయటికి తీసుకురావడం జరిగిందని మంగళవారం సాయంత్రం కామనూరు నివాసం నందు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిసి సంఘ నేతలు తెలిపారు.

## వైఎస్సార్సీపీ నేతల మృతికి పార్టీ శోకసంద్రం

**గోవిందప్ప, నరసింహాప్ప మృతదేహాలకు ఈరలక్కప్ప నివాళి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**



**గుడిబండ, ప్రజా జ్యోతి నవంబర్ 25 :** మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటుగా నిలిచే రెండు విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. గుడిబండ మండలం ఎస్.రాయపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, పార్టీకి నిబద్ధతగల నాయకుడు గోవిందప్ప అనారోగ్యంతో బాధపడుతూ నిన్న ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్.ఈరలక్కప్ప ఎస్. రాయపురం గ్రామానికి చేరుకొని భౌతికదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించాడు.గోవిందప్ప పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు, ప్రజలతో ఉన్న అనుబంధం ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం పార్టీకి, గ్రామానికి, కుటుంబానికి తీరనిలోటుగా పలువురు అభిప్రాయపడ్డారు.అంతలోనే మరో విషాద వార్త తిమ్మలాపురం గ్రామం నుంచి వచ్చింది. అదే మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు మాదిగ నరసింహాప్ప ఈరోజు ఉదయం గుండెపోటుతో కన్నుమూశాడు. ఆయన మృతదేహానికి నివాళులర్పించేందుకు ఈరలక్కప్ప తిమ్మలాపురం చేరుకొని పూలమాల వేసి నివాళులర్పించాడు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "గోవిందప్ప, నరసింహాప్ప పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకులు. వారి మృతి బాధాకరం. కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుంది. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కలిగించాం" అని పేర్కొన్నాడు.

## గురుకుల అభివృద్ధికి కొత్త భవనం



**బాపట్ల నవంబర్ 25 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** నరసాయపాలెంలో అంబేద్కర్ బాలికల గురుకులం కోసం రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన కొత్త భవనాన్ని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. విద్యార్థినుల భవిష్యత్తు కోసం మెరుగైన మౌలిక సదుపాయాలను అందిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, తాసిల్దార్ సలీమా, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అదనంగా చేరిన నాలుగు పంక్తులు పాఠశాల ప్రాంగణం విద్యార్థులతో సందడిగా మారింది. విద్యా ప్రమాణాలు మరింత మెరుగైయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. సమాజంలో బాలికల విద్యకు ఇది పెద్ద ఊతమని స్థానికులు అభిప్రాయపడ్డారు. త్వరలో మరిన్ని సదుపాయాలను జోడించనున్నట్టు గురుకుల అధికారులు వెల్లడించారు.

## వివేకానంద కాలనీలో సుందరీకరించిన పార్క్



**బాపట్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్లలో మరో ప్రజావసతి సౌకర్యం రూపుదాల్చింది. 23వ వార్డు వివేకానంద కాలనీలో మెరుగైన సదుపాయాలతో అభివృద్ధి చేసిన పచ్చదన పార్క్‌ను అధికార ప్రతినిధులు మంగళవారం ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అధ్యక్షతన వహించారు, ఎంపీ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటైన ఈ పార్క్‌లో నడక మార్గాలు, పిల్లల ఆట స్థలం, లైటింగ్, బెంచీలు ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, బాపట్లను మోడల్ టౌన్‌గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజల ఆరోగ్యానికి ఇలాంటి పార్కులు ఎంతో అవసరం అన్నారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు మాట్లాడుతూ, కాలనీ ప్రజల సహకారంతో ఈ పార్క్ మరింత అందంగా ఉంటుంది. పురపాలక సంఘం మరిన్ని పార్కులకు సుందరీకరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది అని పేర్కొన్నారు. స్థానికులు కొత్త పార్క్‌పై సంతోషం వ్యక్తం చేశారు.

## రెడ్డి పల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న: కడప జె డి ఏ. .బి చంద్ర నాయక్



**గోపవరం నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు. అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో కడప జేడీఏ .బి.చంద్ర నాయక్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ డబ్బులు అందాయా ఇంకా ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల రైతు పథకాల ప్రయోజనాలు వివరించారు. రైతు పై భారం తగ్గించి, సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహకారం అనే పంచసూత్రాల ద్వారా రైతుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ లక్ష్యాల అమల్లో భాగంగానే రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించామని, భవిష్యత్‌లో కూడా రైతుల సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకుని పరిష్కారాలు అందించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ వి.వెంకట సుబ్బయ్య, బద్వేలు, మండల వ్యవసాయ అధికారి జి.రామకృష్ణయ్య, వ్యవస్య విస్తరణ అధికారి ఆ. పవన్ కుమార్ మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## మాదిగల భూమి మరియు ఇతర సమస్యలపై మాదిగ దళ పోరాట సమితి

**రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారిని కలిసి వారి సమస్యలను విన్నవించుకున్న మాదిగలు..**

**మీ సమస్యల పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**




**రాయచోటి నవంబర్ 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాదిగ దళ పోరాట సమితి కార్యాలయంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన మాదిగలు రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారిని కలిసి వారి ప్రాంతాలలో ప్రధానంగా ఎదుర్కొంటున్న భూమి మరియు ఇతర సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి సమస్యలను విన్న ఆయన మీ సమస్యలను ఏపీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి మరియు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో మీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాదిగలు రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో నెలరోజుల జెండర్ అవగాహన కార్యక్రమాలు




**బాపట్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జెండర్ సమానత్వం కోసం దేశవ్యాప్తంగా చేపడుతున్న జాతీయ ప్రచార కార్యక్రమాన్ని ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ శివరాజ్ చౌహాన్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లాలోని అన్ని స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ఎస్) మహిళలు జూమ్ లింక్ ద్వారా వీక్షించారు. ఈ జెండర్ క్యాంపెయిన్ నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు ఎస్ హెచ్ జి , వివో మరియు గ్రామ స్థాయి సంస్థల ద్వారా నిర్వహించబడనుంది. గ్రామీణ స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ఐసీడీస్, పోలీస్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, న్యాయ శాఖల సమన్వయం అవసరమని ప్రాజెక్ట్ డైరెక్టర్ లవన్న సూచించారు. బాపట్ల జిల్లాలో జిల్లా సమాఖ్యతో కలిసి అధికారులు 'నయీ చేతన్ 4.0' కార్యక్రమాన్ని కూడా వెబ్‌లింక్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జెండర్ అసమానత్వం, లింగ వివక్ష, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, నైపుణ్యాభివృద్ధి, సమాన అవకాశాల వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరూ జెండర్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ పీడీ, వుమెన్ సెల్ సీఐ, లీగల్ అథారిటీ సభ్యులు రవి, ఎడ్యుకేషన్ శాఖ అధికారులు, డ్వామా ఏపీడీ సింగయ్య, డీపీఎం లు రవి, ఆచారి, సనిత సుబ్బారావు, రవీంద్ర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## 12 లక్షల విలువ గల కృత్రిమ అవయవాల పంపిణీకి కార్యాచరణ

**: ఖండే ఆనంద్ గురూజీ.**



**శిరివెళ్ళ:- ప్రజా జ్యోతి నవంబర్ 25 :** భారత్ వికాస్ పరిషత్ మరియు ఆయుష్ యోగా సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న కంటి ఆపరేషన్లు, వికలాంగులకు కృత్రిమ అవయవాలు, పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ, కుట్టుమిషన్లు, గ్రైండర్లు, మిక్సీలు, వీల్ చైర్స్, అన్నదాన కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ, నిత్యవసర వస్తువులు, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయుష్ యోగ మరియు భారత్ వికాస్ సేవా సంస్థ నేడు దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి సన్నద్ధం అయ్యింది.. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకల సందర్భముగా నవంబర్ 23వ తేదీన దివ్యాంగులకు కృత్రిమ అవయవంల కొలతల కార్యక్రమమాన్ని దిగ్విజయంగా నిర్వహించామని భారత్ వికాస్ పరిషత్ మరియు ఆయుష్ యోగా సేవా సమితి డైరెక్టర్ ఆనంద్ గురూజీ గారు తెలియజేశారు. కృత్రిమ అవయవాల అవసరతల కోసం సుమారు 120 మంది పైగా దివ్యాంగులు హాజరు కాగా వారిలో అర్హులైన 105 మందికి కొలతలు తీసుకోవడం జరిగినదన్నారు. వీరందరికీ సుమారు 12 లక్షల విలువగల కృత్రిమ అవయవములు మానవసేవయే మాధవసేవ అనే భావనతో సహకరించిన దాతల చేతుల మీదుగా అందజేయగలమని ఖండే ఆనంద్ గురూజీ గారు తెలియజేశారు.

# గాదెలలోవబడి మార్పుపై వృద్ధుడు నాలుగు నెలలుగా పోరాటం.

**20.కిలోమీటర్ల కాలినడకన మండల కేంద్రానికి వచ్చి బడి మార్పుపై అనంతగిరి జెడ్పిటిసి కి ఫిర్యాదు .**

**అనంతగిరి మండలం. నవంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** భూమికోసం. భుక్తి కోసం పోరాడే వ్యక్తులను చూసాము కానీ బడి కోసం పోరాడే వృద్ధ వ్యక్తి కోసం జనులు చూసి ఉండరు అతనే గాదెలలోవ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద గాలిబగర్తి దేవయ్య. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. రొంపల్లి పంచాయితీ. గాదెలలోవ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల ఉంది ఈ పాఠశాలలో సుమారు 25.మంది విద్యార్థిని.విద్యార్థులు విద్యనభ్యసిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో గాదెల లోవగ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మార్పు చేసి అనధికారికంగా చిన్నరాబా గ్రామంలో ఏర్పాటు చేసి అక్కడ బడి నడుపుతాంఅని మండల విద్యాశాఖ అధికారులు తీసుకున్న చర్యలు కు వ్యతిరేకంగా గాదెలలోవ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద గలిబగర్తి దేవయ్య స్థానిక గ్రామ గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని పూర్వం నుండి కొనసాగుతున్న తమపాఠశాలను మరోచోట ఏర్పాటు చేయడం సమంజసం కాదని గాదెలలోవ పాఠశాల గాదెలలోవల్లోనే ఉండాలని డిమాండ్ చేస్తూ నాలుగు నెలలుగా పోరాటం చేస్తు నేటికీ వస్తున్నాడు గిరిజన బిడ్డల భవిష్యత్తు ఏమవుతుందో అనే భయంతో కంగారుతో 70.సంవత్సరాల వృద్ధ దేవయ్య గ్రామము నుండి సుమారు 20.కిలోమీటర్లు నడుచుకుంటూ మండల కేంద్రానికి వచ్చి తమ గిరిజన బిడ్డలకు జరుగుతున్న విద్యా అన్యాయంపై అనంతగిరి మండల జడ్పిటిసి సభ్యుడు గంగరాజులను కలిసి గాదెలలోవబడి మార్పుపై ఫిర్యాదు చేస్తూ వృద్ధుడు కన్నీరు పెట్టుకున్నాడు. జేబులో డబ్బులు లేక మా గిరిజన బిడ్డల విద్యా భవిష్యత్తు కోసం కాలినడకన మీ వద్దకు వచ్చాను అని వేడుకోవడంతో వృద్ధుడు మాటలకు చలించిపోయిన జడ్పిటిసి గంగరాజు తక్షణం స్పందిస్తూ. మీ పాఠశాల మీ గ్రామంలో ఉంటుంది నేనున్నాను అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని జడ్పిటిసి గంగరాజు భరోసా ఇచ్చారు. అనంతరం దేవయ్య స్థానిక ప్రజా జ్యోతి విలేఖరి శంకర్ తో మాట్లాడుతూ నాలుగు నెలలుగాతమ గ్రామంలో పాఠశాల నడవడం లేదని విద్యార్థిని.విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠశాల దుస్తులు కూడా ఇంతవరకు ఇవ్వలేదని మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయడం లేదని గ్రామంలో ఉన్న పాఠశాల నడవకపోవడం వల్ల ఉన్న 25. మంది విద్యార్థిని. విద్యార్థులు పశువులు.మేకలుకాపలాలు పంట పొలాలకు వస్తున్న కోతులను తరిమే పనిలో ఉన్నారని ఎంత ఘోరమైన పరిస్థితిలో మా గ్రామ గిరిజన బిడ్డలు ఉన్నారో నేరుగా గ్రామానికి వచ్చి చూస్తే గిరిజన బిడ్డలు ఏం చేస్తున్నారు అనేది తెలుస్తుందనిదేవయ్య కన్నీరు మున్నేరు పెట్టి ఆవేదన వ్యక్తం చేశాడు. మా గ్రామానికి. చిన్న రాబా గ్రామానికి మధ్య దూరం మూడు కిలోమీటర్లు ఉంటుందని అక్కడకు పిల్లలను తీసుకుని రండి అని ఉపాధ్యాయులు చెప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు గాదెలలోవ పాఠశాలకు నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని వెంటనే పిల్లలకు మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని చెప్పడంతో గ్రామస్తులు



మరుగుదొడ్లు నిర్మాణం కూడా చేసి ఉన్నారని దేవయ్య తెలిపాడు. కూటమి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించి గిరిజన బిడ్డలకు మంచి విద్యను అందించాలని ప్రకటనలు చేస్తున్న స్థానిక మండల విద్యాశాఖ విద్య పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దేవయ్య తెలిపాడు అధికారులు స్పందించి బడి మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని లేకుంటే గిరిజన బిడ్డల కోసం ప్రాణ త్యాగం చేస్తానని అన్నాడు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం నేరమా

**బద్వేల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు స్థానిక సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పట్టణ కార్యాలయం నందు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ పట్టణంలో బాధ్యతలు చేపట్టి 2 సంవత్సరాలు కావస్తున్న మున్సిపాలిటీ సుందరీకరణకు అహర్నిశలు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 11వ తేది వరకు 17 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరవధిక సమ్మె కాలపు జీతం చెల్లించాలని, బకాయి ఉన్న ఒక నెల వృత్తి ఆరోగ్యభత్యం (హెల్త్ అలవెన్స్) ఇవ్వాలని, రక్షణ పరికరాలు అయిన కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ఇవ్వాలని, చెత్త తరలించు వాహనాల మరమ్మత్తులు చేయించి, ఇన్సూరెన్స్ లు చేయించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పారిశుధ్యేతర పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య విభాగ కార్మికులను పారిశుద్ధ్య పనులకే కేటాయించి పనిచేస్తున్న కార్మికులకు పని భారం తగ్గించాలని కార్మికులు నిన్నటి దినం జిల్లా కలెక్టర్ గారికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం నేరమా అని ప్రశ్నించారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని కోపంతో కక్షపూరితంగా ఉన్నఫలంగా ఫిర్యాదు చేసిన కార్మికులను డ్యూటీలను మార్చాలని వార్డు పారిశుద్ధ్య కార్యదర్శులకు హుకుం జారీ చేయడం సరైనది కాదని,నిత్యం మురికి మలినాలలో పనిచేస్తూ అనారోగ్యాలకు గురవుతూ ప్రజలకు సేవ చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో కన్వీనర్ పి.సి కొండయ్య, కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, యూనియన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్రబాబు, కార్యదర్శులు జి. శ్రీనివాసులు, పి.శ్యామ్ ప్రవీణ్, కోశాధికారి కె.శివకుమార్ లు పాల్గొన్నారు.




# యోగి వేమన యూనివర్సిటీ నుంచి డిప్యూటేషన్‌పై వెళ్లిన ప్రొఫెసర్లను వెంటనే తిరిగి రప్పించాలి

**రాయలసీమ యూనివర్సిటీలో వివాదాల మధ్య కొనసాగుతున్న రిజిస్ట్రార్ వై వి యు ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఏఐఎస్ఏ హెచ్చరిక**

**యోగి వేమన వైస్ ఛాన్సలర్ వినతిపత్రం అందజేసిన ఐసా నాయకులు**

**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** యోగి వేమన యూనివర్సిటీ విద్యార్థుల అకడమిక్ హక్కులు, విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటున్న నేపథ్యంలో, యూనివర్శిటీ నుండి డిప్యూటేషన్ పేరుతో ఇతర సంస్థలకు పంపిన ప్రొఫెసర్లను తక్షణమే తిరిగి యోగి వేమన యూనివర్సిటీ విధుల్లో చేర్చుకోవాలని ఏఐఎస్ఏ కడప జిల్లా కమిటి గా డిమాండ్ చేస్తు యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బెల్లం కొండ రాజశేఖర్కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఏ జిల్లా కన్వీనర్ బండి అనిల్ మాట్లాడుతూ.. యోగివేమన యూనివర్సిటీలో మెటీరియల్ సైన్స్ అండ్ నానోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉన్న బోయ విజయ్ కుమార్ నాయుడు ప్రస్తుతం రాయలసీమ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ కొనసాగుతున్నారు అయితే బోయ విజయకుమార్ నాయుడు రెండు సంవత్సరాల పదవి కాలం పూర్తయినప్పటికీ ఇంకో సంవత్సరం పాటు డిప్యూటేషన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఇదే యూనివర్సిటీ నుండి కర్నూలు లోని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా వచ్చిన కట్టా వెంకటేశ్వర్లు ఆయన పదవి కాలం పూర్తయిన వెంటనే మాతృ సంస్థలోకి వెళ్ళిపోయారు. కానీ బోయ విజయ్ కుమార్ నాయుడుకి ఇంకో సంవత్సరం పాటు డిప్యూటేషన్ ఇవ్వడం వల్ల ఇక్కడ ఉన్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తరగతులు నిలిచిపోవడం,రీసెర్చ్ కార్యకలాపాలు మందగించడం, విద్యార్థుల ప్రాజెక్టులు, గైడెన్స్‌కు నష్టం జరగడం ,విభాగాల పరిపాలన లోపించడం,వంటి తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉన్నతాధికారులు తక్షణ నిర్ణయం తీసుకోవాలి. ప్రొఫెసర్ల కొరతను నెట్టుకురావడం విద్యార్థులకు అన్యాయం జరుగుతుండటాన్ని ఏఐఎస్ఏ తీవ్రంగా ఖండిస్తున్నామని... రాయలసీమ యూనివర్సిటీలో ప్రస్తుతం పనిచేస్తున్న బోయ విజయ కుమార్ నాయుడు అక్కడి పనితీరు వల్ల నిత్యం వివాదాలకు కారణమవుతున్నారని, ఇది యోగి వేమన యూనివర్సిటీ ప్రతిష్టకు కూడ ఆపద కలిగిస్తోందని మా దృష్టికి వచ్చింది.




ఆయన రాయలసీమ యూనివర్సిటీలో బీఈడీ కళాశాలలతో కలిసి అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు, అలాగే రూసా నిధుల దుర్వినియోగం వంటి అంశాలు పత్రికలలో నిరంతరం వెలువడుతున్నాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ మరియు ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ తొలగించాలని ఉద్యమాలను చేపట్టారని తెలిపారు.ఈ పరిణామాలు యూనివర్సిటీ పరువు దిగజారడానికి కారణమవుతున్నాయి. అదేవిధంగా, సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆయనను రిలీవ్ చేసినట్టు ఆరోపణలు కూడా వెల్లడి అవుతున్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా, యోగి వేమన యూనివర్సిటీ పరువును పరిరక్షించే నిమిత్తం బోయ విజయకుమార్ నాయుడు గారిని వెంటనే తిరిగి రప్పించాలని విద్యార్థి సంఘం ( ఏఐఎస్ఏ ) గా మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసాద్ , మనోహర్ లు పాల్గొన్నారు.

## అనధికారికంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోండి

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పురపాలక సంఘం, పట్టన ప్రణాళికా విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఒ.యం .యస్ నెం.225, తేది.12.11.2025న బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీము పథకమును ప్రవేశపెట్టియున్నారు. ఈ పథకము మేరకు బద్వేలు పురపాలక సంఘ పరిధిలోని అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లాన్కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం బిపియస్ స్కీం ద్వారా అవకాశం కల్పించడం జరిగనదని, ప్రతి ఒక్కరు ఈ పథకమును సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం కమీషనరు మరియు పట్టణ ప్రణాళికా సిబ్బంది ప్రజలకు తెలిపియున్నారు. ఈ పథకం ద్వారా 01.01.1985 నుంచి 31.08.2025 వరకు అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లాన్కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ చేసుకొనవచ్చునని తెలుపుతూ, ఇందుకోసం లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా ఈ పథకమునకు సంబంధించిన పత్రాలు రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్టర్ జారీ చేసిన ఇ.సి, మార్కెట్ వాల్యు కాపీ, బిల్డింగ్ ప్లాన్, బిల్డింగ్ పోటో ఇతరత్రా పత్రాలతో పాటు ప్రాధమిక ఫీజు రూ.10,000/-లు చెల్లించవలెనని, తేది. 12.11.2025 నుంచి 120 రోజుల వరకు ఆన్లైన్ చేసుకొనవలసినదిగా తెలిపారు.బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీము పథకము ద్వారా చేసుకొన్న భవనాలకు ప్రాపర్టీ టాక్సు నందు అనధికార పెనాల్టీని తగ్గించబడుతుందని, ప్లాన్ అప్రూవల్ సమయంలో మార్టిగేజ్ చేసిన స్థలం రిలీజ్ చేయబడుతుంది, కూల్చివేత మరియు కేసుల నుంచి రక్షణ పొందవచ్చు. ఈ స్కీమ్ ద్వారా అప్లై చేసుకొన్న బిల్డింగ్లు 1997 సం॥ఎ కంటే ముందు నిర్మించిన భవనములు అయితే ఫీనలైజేషన్ చార్జ్నందు 25% మరియు నోటి పైడ్ స్లమ్ల యందు ఉన్న నివాస భవనాలు అయితే 50% రాయితీ పొందవచ్చునని తెలియజేస్తూ ఈ సదవకాశమును వినియోగించవవలసినదిగా మున్సిపల్ కమిషనర్ పుర ప్రజలకు తెలియ చేశారు.

## ప్రొద్దుటూరు కోర్టులో అర్ధరాత్రి కొనసాగిన వాదనలు...



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన తనకంటి జ్యువెలర్స్ యజమాని తనకంటి శ్రీనివాసులు , అతని తమ్ముడు తనకంటి వెంకటస్వామి ని ప్రొద్దుటూరు కోర్టు కు త్రీ టౌన్ సిఐ వేణుగోపాల ఆధ్వర్యంలో హాజరు. అయితే తనకంటి వెంకటస్వామి నడవలేని స్థితిలో కోర్టుకు హాజరవ్వడంపై న్యాయమూర్తి ఆరా! పోలీసులు తీవ్రంగా కొట్టారని న్యాయమూర్తి ఎదుట చెప్పిన తనకంటి వెంకటస్వామి. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఎలాంటి గాయాలు లేవని రిపోర్టు ఇవ్వడం తో , తనకంటి వెంకటస్వామిని ప్రైవేటు ఆసుపత్రికి పరీక్షల నిమిత్తం అడ్వకేట్ కమిటీతో పంపిన న్యాయమూర్తి. తిరిగి ప్రొద్దుటూరు కోర్టులో హాజరు పరిచిన పోలీసులు న్యాయవాదుల కమిటీ.ప్రొద్దుటూరు కోర్టులో అర్ధరాత్రి వాదనలు జరిగాయి.ప్రొద్దుటూరు పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు విషయం మై వాదనలు పూర్తి తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి! తనకంటి జ్యువెలర్స్ యజమాని తనకంటి శ్రీనివాసులు , తనకంటి వెంకట స్వామి లకు 20వేల సొంత పూచికత్తుపై బెయిల్ మంజూరు. పోలీసుల వ్యవహార శైలిపై ప్రశ్నించిన న్యాయమూర్తి. తనకంటి జ్యువెలర్స్ యజమాని తనకంటి శ్రీనివాసులు , తనకంటి వెంకటస్వామి లకు ఏ చిన్న అపాయం జరిగిన పోలీసులదే బాధ్యత. మంగళవారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటల సమయంలో న్యాయమూర్తి వెల్లడించిన తీర్పు.

## ఎస్బిఐ ఫౌండేషన్ సహకారంతో వైద్య సేవలు




**దువ్వూరు,నవంబర్ 25 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో మంగళవారం నేచర్ ఎస్బిఐ ఫౌండేషన్ సహకారంతో వైద్య సేవలు అందించారు.ఎస్బిఐ ఫౌండేషన్ సహకారంతో 20 గ్రామాల్లో వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ డిసీజెస్ కోసం అలాగే అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఆర్ ప్రభంజన్,ఫామ్సిస్ట్ మహేశ్వరి,ఎల్ టి గౌస్,ఏఎన్ఎం దీప్తి, ఆపరేటర్ భాష పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**పోడూరు,నవంబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోడూరు మండల తహసీల్దార్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రైతన్న – మీకోసం" కార్యక్రమంలో భాగముగా మంగళవారం పోడూరు గ్రామము, అంబటి వాని చెరువు సందర్శించి కొంతమంది రైతు కుటుంబాలను రామాలయం వద్ద కలిసి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ మద్దతు ధరనిస్తుందన్నారు.ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పద్ధతులు వరితో పాటుగా రాగులు జొన్నలు వంటి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు. ఎరువులు వాడకం తగ్గించడం మరియు పాడిగల రైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు మొదలగు విషయాలను వివరంగా రైతన్నలకు వివరించారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది.

**పోడూరు, నవంబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం సినిమాహాల్ సెంటర్లో మంగళవారం ప్రజా సంఘాల, సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయడాన్ని నిరసిస్తూ లేబర్ కోడ్స్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ప్రజల కోసం నాలుగు లేబర్ కోడ్స్ లు తెచ్చిందని మండిపడ్డారు. కేంద్రంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్లరద్దుకు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేసిన మోసపూరిత వాదనలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేయడం దారుణం అన్నారు.



తక్షణమే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బురాబత్తుల వెంకట్రావు,మోడీ మోజేష్, కె వెంకటేశ్వర్లు, వి లక్ష్మణరావు, గల్లి శ్రీను,ఉదయకుమార్, అరిగెల పెద్దిరాజు,రామస్వామి, నేలపూడి శ్యాంబాబు, ఎమ్ శ్రీనివాస్, రాపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి 96 వేల మందికి పైగా అవగాహన అలాగే 25 వేల శక్తి యాప్ రిజిస్ట్రేషన్లు

**మహిళా భద్రత కు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్ల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.**

**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వై.ఎస్.ఆర్ జిల్లాలో మహిళల భద్రత అలాగే రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ పి ఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా లో మహిళలు, ప్రజలకు అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లతో కూడిన పోస్టర్లను జిల్లా ఎస్పీ స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 'శక్తి' బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్కులు మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో మేము అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. 1.శక్తి' బృందాలద్వారా విస్తృత అవగాహన మహిళలు మరియు విద్యార్థినులకు చట్టాలు మరియు ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి 'శక్తి' బృందాలు మార్చి 22, 2025 నుండి నవంబర్ 24, 2025 వరకు విస్తృతంగా పనిచేశాయి: అవగాహన కార్యక్రమాలు: జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, వీటిలో 96,852 మంది పాల్గొన్నారు. ఆత్మరక్షణ శిక్షణ: విద్యార్థినులలో మనోధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించాము, దీని ద్వారా 13,306 మంది విద్యార్థినులు లబ్ది పొందారు. కౌన్సెలింగ్ మరియు సమస్యల పరిష్కారం: కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి కడప మహిళా పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము ఫిర్యాదుల పరిష్కారం: 2025లో (నవంబర్ 25 వరకు) 686 జనరల్ పిటిషన్లు రాగా, కౌన్సెలింగ్ ద్వారా 518 కేసులను రాజీ కుదిర్చాము. కౌన్సెలింగ్ సెషన్లు: ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 935 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఉమెన్ హెల్ప్ డెస్క్: ఏప్రిల్ నుండి అక్టోబర్ 2025 మధ్యకాలంలో, జిల్లాలోని ఉమెన్ హెల్ప్ డెస్క్లకు 2,083 ఫిర్యాదులు వచ్చాయి. ప్రేమ వివాహ సంబంధిత సమస్యలు: మేజర్ల నుండి ప్రేమ మరియు వివాహ సమస్యలకు సంబంధించి 124 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. సాంకేతిక భద్రత – శక్తి యాప్: ప్రతి మహిళ తమ ఫోన్లో 'శక్తి'యాప్ను కలిగి ఉండటం అత్యవసరం. రిజిస్ట్రేషన్లు: ఇప్పటివరకు జిల్లాలో 25,494 మంది యాప్లో రిజిస్టర్ అయ్యారు. స్పందన: 2025లో కంట్రోల్ రూమ్ ద్వారా 6,623 అలర్ట్స్/కాల్స్ (టెస్ట్ కాల్స్తో కలిపి) పర్యవేక్షించబడ్డాయి. అలాగే 166 అత్యవసర కాల్స్కు తక్షణ సహాయం అందించాము. మహిళలకు పోలీసుల భద్రతా సూచనలు: శక్తి యాప్: ప్రతి మహిళ మరియు విద్యార్థిని తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి.




ఆపద సమయంలో ఇది మీ లొకేషన్ను నేరుగా పోలీసులకు పంపుతుంది. సైబర్ జాగ్రత్తలు: సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారాన్ని పంచుకోవద్దు. ఎవరైనా బ్లాక్మెయిల్ చేస్తే భయపడకుండా ఫిర్యాదు చేయండి. ప్రయాణ భద్రత: రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు, మీ లైవ్ లొకేషన్ను కుటుంబ సభ్యులతో షేర్ చేయండి. నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఈవ్ టీజింగ్, వేధింపులు లేదా గృహ హింస ఎదురైతే, వెంటనే దగ్గర్లోని ఉమెన్ హెల్ప్ డెస్క్ లేదా శక్తి బృందాన్ని సంప్రదించండి. అత్యవసర నంబర్లు: డయల్: 100 / 112 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930 మహిళా భద్రత మా బాధ్యత. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరుచున్నాము.

## స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వర బాబు కు ఘన సన్మానం




**దువ్వూరు,నవంబర్ 25 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలం కృష్ణంపల్లె ఎయిడెడ్ పాఠశాల నందు కరస్పాండెంట్ నరసింహ రాజు ఆధ్వర్యంలో ఎస్టీయు కడప జిల్లా అధ్యక్షులు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వర బాబు ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, స్టేట్ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మరియు దువ్వూరు మండల ఎమ్.ఈ.ఓ. భాస్కర్, జడ్.పి.టి.సి. కృష్ణయ్య, కృష్ణంపల్లి మాజీ సర్పంచ్ రమణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు వీరారెడ్డి, మండల ఎస్టీయు కార్యకర్తలు నరసింహారెడ్డి, నాగేంద్ర, రామయ్య, రమణమూర్తి రాజు, నాగరాజు, రమేష్, ఈశ్వరయ్య, రవి, మురళీ, పట్నాయక్, భాష, భాస్కర్, రాంమోహన్, సురేష్,రమణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో "అన్నదాత మీకోసం" కార్యక్రమం ఘనంగా



**గుడిబండ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అన్నదాత మీకోసం" కార్యక్రమం మంగళవారం నాడు గుడిబండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, మండల కన్వీనర్ లక్ష్మీ నరసింహప్ప, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, న్యాయవాది శివప్ప, క్లస్టర్ ఇంచార్జ్ చిత్రశేఖర్, రైతు సేవా కేంద్రం అధికారులు సృజన్, జానీ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరై, పథకాలపై సమాచారం పొందారు.అధికారులు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారానికి శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.ద

## సివిల్ కేసు నేపథ్యంలో వన్ టౌన్ సిఐ పై వేటు




**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు వన్ టౌన్ పరిధిలో తీవ్రమైన ఆర్థిక నేరంపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత స్టేషన్ సి.ఐ ఎం.తిమ్మారెడ్డి కేసును సరైన రీతిలో విచారణ చేయక పోవడం వల్ల విచారణ తీరుపై అనేక వర్గాలనుండి తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ఈ విమర్శల తీవ్రత దృష్ట్యా, పోలీసుల విచారణ లోపాలపై లోతైన విచారణ చేపట్టడం జరుగుతుంది. సరైన విచారణ నియమాలు పాటించని వన్ టౌన్ సి.ఐ ని వి.ఆర్ కు పంపించినట్టు జిల్లా ఎస్.పి తెలిపారు. కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రొద్దుటూరు డి.ఎస్.పి భావన కి ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి.

**ం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**



**రుద్రవరం నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సందర్శించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.అమర్నాథ్ రెడ్డి డా.నాగశ్రీజారెడ్డి ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందజేస్తున్న సేవల గురించి విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచడానికి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. గర్భవతులు పసిపిల్లలకు వ్యాధికి నిరోధక టీకాలు సకాలంలో వేయాలన్నారు. తద్వారా మాతృ మరియు శిశు మరణాల శాతం గణనీయంగా తగ్గించడానికి వీలవుతుందన్నారు.ప్రస్తుతం ఆశాలు మేల్ వాలంటీర్స్ ఇంటింటికి తిరిగి చేస్తున్న లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను అంకిత కేంద్రం లోని దస్త్రాలు పరిశీలించారు.

## లోకేష్ ని కలసిన కోట్ల సూర్య



**ప్రజా జ్యోతి – డోన్** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్యాపిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి, ఆ కళాశాల ద్వారా స్థానిక విద్యార్థులకు లభించే ప్రయోజనాలు,విద్యా సౌకర్యాల విస్తరణపై వివరాలు మంత్రి కి తెలియజేశారు. అదే విధంగా డోన్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం అత్యవసరత,ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, భవిష్యత్ పట్టణాభివృద్ధికి గురించి కూడా ప్రత్యేకంగా చర్చించారు.ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలన్నింటినీ మంత్రి నారా లోకేష్ శ్రద్ధగా విని, ప్రభుత్వ స్థాయిలో వీటి పై త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కేకాతి గ్రామంలో జియో ట్యాగింగ్ పర్యవేక్షణలో ఏఈ త్రిశూల్

**ప్రతి ఇంటికీ భౌగోళిక గుర్తింపు అభివృద్ధికి ఆధారంగా మారనున్న డేటా**



**గుడిబండ, ప్రజా జ్యోతి నవంబర్ 25:** గుడిబండ :మండల పరిధిలోని కేకాతి గ్రామంలో జియో ట్యాగింగ్ కార్యక్రమం శ్రమతో కూడిన విధంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని ఉప ఇంజినీర్ త్రిశూల్ స్వయంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగిన మార్గనిర్దేశనం అందిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా చేరేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఏఈ త్రిశూల్ తెలిపారు. ఇంటింటికీ వెళ్లి భవనాల ఫోటోలు తీసి, వాటిని జియో ట్యాగ్ చేయడం ద్వారా భౌగోళిక సమాచారం సేకరిస్తున్నారు.గ్రామస్థులు ఈ కార్యక్రమానికి సహకరిస్తుండటం హర్షణీయమని పేర్కొన్న త్రిశూల్, "ఇది కేవలం డేటా సేకరణ మాత్రమే కాదు, గ్రామ అభివృద్ధికి బలమైన పునాది" అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ యువత, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొంటుండటం విశేషం.జియో ట్యాగింగ్ పూర్తయిన అనంతరం, గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు ఇది కీలకంగా మారనుంది.

## వాడీ వేడిగా మండల సర్వసభ సమావేశం




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రామంజమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో విశ్వ మోహన్ సమక్షంలో మంగళవారం జరిగిన సర్వసభ సమావేశం లో గ్రామాలలో మండల పరిషత్ నిధుల నుండి చేపట్టిన పనులకు అన్ని రికార్డ్స్ ఎంపీడీవో కు అందజేసినప్పటికీ బిల్లులు ఆన్లైన్ లో ఎంపీడీవో అప్లోడ్ చేయకపోవడంతో నిరసనగా ఎంపీటీసీలు అందరూ సర్వసభ సమావేశంలో క్రింద కూర్చొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామాంజనమ్మ వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి ఎంపీటీసీ రాజు లు మాట్లాడుతూ తాము మండల నిధులతో గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసి సంబంధిత రికార్డులు ఎంపీడీవోకు అందజేసినప్పటికీ ఎంపీడీవో బిల్లును ఆన్లైన్లో అప్లోడ్ చేయడం లేదని తెలిపారు, బిల్లులు ఆన్లైన్లో అప్లోడ్ చేసేదాకా తమ నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు, దీంతో కాసేపు గందరగోళం పరిస్థితి నెలకొంది బిల్లులు మంజూరకు సహకరిస్తామని ఉన్నత అధికారులు తెలపడంతో సమావేశం ముగిసింది.

## ఆలయ గోపురం నిర్మాణం కోసం భూమి పూజ



**నందవరం, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రమైన నందవరం గ్రామంలో వెలసిన శ్రీ మాతా బంగారమ్మ అవ్వ దేవాలయ గోపురం నిర్మాణం కోసం మంగళవారం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పురోహితులు సూగూరు గోపాల్ స్వామి ద్వార ఆలయ కార్య నిర్వాహకలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ గోపురం నిర్మాణానికి దాదాపుగా 12 నుంచి 15 లక్షల దాకా ఖర్చు రావచ్చని అంచనా వేశామని అన్నారు. అంతేకాకుండా ఇటీవల ఐదు లక్షల వ్యయంతో కుమ్మరి వీధి దగ్గర శ్రీ మాతా బంగారమ్మ అవ్వ దేవాలయ ముఖ ద్వారం నిర్మించడం జరిగిందని తెలిపారు. అమ్మవారి గోపుర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భక్తులు స్వచ్ఛందంగా ముందుకి వచ్చి విరాళాలు ధన, వస్తురూపేనా ఏ విధంగా అందించిన స్వీకరిస్తామని వారన్నారు. అమ్మవారి గోపురం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై అమ్మవారి కృపా కటాక్షాన్ని పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గోపాల్ ఆలయ పూజారి సంజీవ నాయుడు, ఆలయ పెద్దలు దేవుళ్ళ పెద్ద రామన్న, చుక్క మల్లేష్, ఒంటెద్దు మల్లేష్, యన్ లింగమూర్తి, వీరేష్, గడ్డం చిన్న రాముడు, రాజోలి భీమశేఖర్, బండెడ్డి రాజు, పూజారి బంగారి, దండు నాగరాజు, రాజోలి నాగేష్, గుంటెప్ప, గుడిసి రాముడు, గడ్డం నాగప్ప , మాలే గురు రాజ్, వడ్డే గోపాల్ తదితరుల తో పాటు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలి తీవ్రత పై ప్రభుత్వ వైద్యుల హెచ్చరికలు

**ప్రజలు జాగ్రత్తలు , సూచనలు తప్పక పాటించాలిలి**

**వైద్యాధికారులు ముకేశ్ , ఆంజనేయులులి**

**శిరివెళ్ళ:– పి హెచ్ సి :**



**నవంబర్ 25 (ప్రజా జ్యోతి )**చలి తీవ్రత పెరుగుతున్నందున శిరివెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని ప్రజలు సూచనలు పాటించి , తగు జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు ముకేశ్ , ఆంజనేయులు అన్నారు. చలి కారణంగా పిల్లలు , వృద్ధులు , గర్భిణీలు , హృద్రోగులు త్వరగా ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. చలి ఎక్కువగా ఉండటం వల్ల దగ్గు , జలుబు , శ్వాసలో ఇబ్బంది , జాయింట్ల నొప్పులు ఎక్కువయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరించారు. ఉదయం , రాత్రి సమయంలో బయటికి వెళ్లకుండా వుండాలని వారు సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా వేడిగా లేదా మందంగా ( చలి కోటు ) ఉండే దుస్తులు ధరించాలని అన్నారు. సాక్స్ , గ్లోవ్స్ , క్యాప్ , మఫ్లర్ వంటి దుస్తులు ఉపయోగిస్తే చలి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ చలి తీవ్రతకు చల్లని పదార్థాలను తీసుకోకపోవడం , కాచి చల్లార్చిన నీటిని సేవించడం మంచిదన్నారు. అల్లం , వెల్లుల్లి , పసుపు , తేనె కలిపిన వేడి నీరు తాగితే శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.పిల్లలను పూర్తిగా చలి నుంచి కాపాడాలని , స్కూల్కు పంపేటప్పుడు వేడి దుస్తులు తప్పనిసరిగా వేయాలని వైద్యులు సూచించారు. వృద్ధులు ఉదయం వాకింగ్కు వెళ్లకుండా మధ్యాహ్నం వేడి సమయంలోనే బయటికి వెళ్లాలన్నారు.దగ్గు ఎక్కువగా ఉండటం , జ్వరం తగ్గకపోవడం , శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని లేదా ఆసుపత్రికి రావాలని వైద్యులు ముకేశ్ , ఆంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

రైతులను, కూలీలను ఆదుకోవాలి సిపిఎం మండల కార్యదర్శి జి శ్రీరాములు, రంగరాజు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లోని ఎంపీడీవో ఆఫీస్ నందు సర్వసభ సమావేశం జరుగుతున్న సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఎంపీడీవో విశ్వ మోహన్ గారికి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు,ఖరీఫ్ లో అతివృష్టి,అనావృష్టి వల్ల తుగ్గలి మండల వ్యాప్తంగా వివిధ పంటలు సాగుచేసిన రైతంగం పూర్తిగా నష్టపోవడం జరిగిందని. ఈ రైతన్న ఆదుకునేందుకు తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం సిపిఎం నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విశ్వమోహన్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి, శ్రీరాములు మాట్లాడుతూ, ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కలిపించాలని సిపిఎం మండల కన్వీనర్ జి, శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం ఇతర పంటలు ఆగస్టు సెప్టెంబర్ నెలలో వర్షాలు ఎక్కువ కురవడం వల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్పందించి తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి, నష్టపరిహారం వెంటనే విడుదల చేసి తుగ్గలి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని దినాలు కల్పించి 600 రూపాయలకు తక్కువ కాకుండా వేతనం అమలయ్యేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ జి శ్రీరాములు సిపిఎం నాయకులు రంగరాజు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగును లాభసాటిగా మార్చేందుకే రైతన్న - మీ కోసం :

సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి

**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి-నవంబర్ 25 –** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం చేపట్టిందని రైతన్నల సాగును లాభదాయకంగా మార్చేందుకు రైతన్న మీ కోసం అనే వినూత్నాన్ని నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు శిరివెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామంలో సొసైటీ సీఈవో మహబూబ్ బేగ్ అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు తహసిల్దార్ విజయ శ్రీ, ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప, సహాయ సంచాలకులు విజయ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, పశు వైద్యాధికారి దస్తగిరి తదితర అధికారులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాగును లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా నవంబర్ నెల 24 నుంచి 'రైతన్నా మీ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించనుందన్నారు.వారం పాటు జరిగే ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నదాతల చెంతకు వెళ్లి పురుగుమందుల వాడకంతో నష్టాలు, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ధర పై రైతులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూభాగాన్ని పునర్నిర్మించేలక్ష్యంతో ఒక ప్రధాన ఔట్రీచ్ చొరవలో భాగంగా, ప్రభుత్వం నవంబర్ 24 నుండి 29 వరకు 'రైతన్న – మీ కోసం' పేరుతో వారం రోజుల రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కొండమడుగుల స్పష్టం చేశారు..అధికారులు ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి రాష్ట్రం యొక్క కొత్త ఐదు అంశాల వ్యూహంపై వారికి అవగాహన కల్పించామన్నారు. 10,000 మంది రైతులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, వ్యవసాయాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అన్నదాత సుఖీభవ – ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద రెండు



విడతలుగా ఇప్పటికే ?6,310 కోట్లు జమ అయ్యాయని, ఇది రైతులకు ప్రభుత్వం అందిస్తున్న బలమైన పెట్టుబడి సహాయంగా ప్రతిబింబిస్తుందని కొండమడుగుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ గంగదాసరి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గంగదాసరి లక్ష్మిరెడ్డి, శిరివెళ్ల సొసైటీ సిబ్బంది వ్యవసాయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిగతుర్పిలో ప్రాణాలకు ముప్పుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం



**గుడిబండ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** గుడిబండ :మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో 11 కెవి విద్యుత్ తీగలు భూమికి అత్యంత సమీపంగా వేలాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ఈ ప్రమాదకర పరిస్థితిపై గ్రామ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన రైతులు తారే గౌడ్, ధనుంజయ, మంజునాథ్‌ల పొలాల్లో ఈ తీగలు తలకు తగిలేంత దిగువగా వేలాడుతున్నాయని తెలిపారు. తారే గౌడ్ మాట్లాడుతూ, "సాగు పనుల సమయంలో తీగలు తలకు తగిలే స్థాయిలో ఉండటంతో ప్రాణాలకు ముప్పుగా మారాయి. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితి ధనుంజయ, మంజునాథ్‌ల పొలాల్లోనూ కొనసాగుతుండగా, వ్యవసాయ పనులు చేయడం కష్టంగా మారిందని, చిన్న పొరపాటు జరిగినా ప్రాణహాని తప్పదని వారు హెచ్చరించారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "ఒకవేళ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అనే ప్రశ్నను లేవనెత్తుతున్నారు. తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ తీగలను సురక్షిత ఎత్తులోకి మార్చాలని గ్రామ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ఈ నెల 28 వ తేదీన సీనియర్ రెజ్లింగ్( కుస్తీ)సెలెక్షన్స్



**ఆళ్లగడ్డ నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డలో నంద్యాల జిల్లా సీనియర్ రెజ్లింగ్( కుస్తీ) ఎంపిక పోటీలను నవంబర్ 28వ తేదీన ( శుక్రవారం ) నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా సెక్రటరీ మరియు ప్రెసిడెంట్ పి సుధాకర్ ( శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత ) తెలిపారు. ఈ పోటీలు బాలురకు ఫ్రీ స్టైల్ మెనూ గ్రిక్ రోమన్ స్టైల్ మరియు ఉమెన్ ఫ్రీ స్టయిల్ మూడు విభాగాలలో పోటీల నిర్వహిస్తామని ఈ పోటీలలో పాల్గొనేవారు ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తీసుకురావాలని రాబర్ట్ అన్నారు. ఇతర వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కోర్టు డిపి సుబ్బరాయుడు ఫోన్ నెంబర్స్ 9966 869159 9676 0 9597 9 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

## డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయండి

రైతన్న మీకోసం కార్యక్రమంలో - మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు,నవంబర్ 25 ( ప్రజా జ్యోతి )** డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని మంగళవారం దువ్వూరు మండల పరిధిలోని పెద్ద జొన్నవరం,ఎర్రబల్లె గ్రామాల్లో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.వ్యవసాయంలో లాభసాటి పంటలు సాగు చేసి ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్నలు అది కాదాయం సాధించాలని మూస పద్ధతిలో వ్యవసాయంలో ఎప్పుడు పండించే పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటలు ముఖ్యంగా ఉద్యానవన పంటలు మార్కెట్ ఆధారిత పంటలు తెలుసుకొని సాగు చేసుకోవాలని అలాగే పెట్టుబడి ఖర్చు పంటలకు తగ్గించి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే ఆదాయం రెట్టింపు అవుతుందని రైతులకు తెలియజేశారు.రైతన్న మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో రైతులు ఆధునిక పద్ధతులు ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని లాభసాటిగా ముందుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మనోజ్,ఫరీదా మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామంలో పత్తికొండ శాసన సభ్యులు శ్రీ కెఈ శ్యాం కుమార్ గారి ఆదేశాల మేరకు ముక్కెళ్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది ముక్కెళ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నదాత సుఖీభవ అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులురైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సలహాదారులు తలారి రామచంద్ర, తెలుగు రైతు తాలూకా అధికార ప్రతినిధి కొత్తూరు చక్రపాణి, అధికారులు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వి. ఏ. ఏ నాగార్జున, అగ్రికల్చర్ ఎంపీఈ ఓ సోమేశ్వరి, వెటర్నరీ ఎల్ ఎస్ ఏ శంకరయ్య మారెళ్ళ గ్రామం కమిటీ అధ్యక్షులు మొర్రి బలరాముడు, ముక్కెళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు కుసునేని మునెప్ప, బూతు కన్వీనర్లు జీ రంగస్వామి, గిరి, హరి, దశరథ రామయ్య ముక్కెళ్ల గ్రామ నాయకులు మహిళా రైతులు తదితరులుపాల్గొన్నారు

## ధర్మారావు పౌండేషన్ ఆధ్వర్యంలో చర్చికి 30 సిమెంట్ బస్తాలు అందజేత




**పోడూరు, నవంబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చికి 30 బస్తాలు సిమెంటు ను పోడూరు మండలం మట్టపర్రు గ్రామ ఎస్సి పేటలో నూతనంగా నిర్మాణం చేస్తున్న చర్చికి సాయం చేయవలసిందిగా సంఘ సభ్యులు జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుని కోరగా 30 బస్తాల సిమెంట్ ను ధర్మారావు ఫౌండేషన్ ద్వార మంగళవారం అందచేసారు.ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు, కూటమి నాయకులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి మరియు ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాలలో భాగంగా నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన హెచ్ఐవి మరియు ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో తృతీయ స్థానం సాధించిన ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి రెడ్డి వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆళ్లగడ్డ విద్యార్థిని విద్యార్థులు కుమారి ఎస్ మౌనిక మరియు అఖిలాండేశ్వరిలు తృతీయ స్థానం సాధించడం అయినది వీరికి మూడు వేల రూపాయల నగదు బహుమతిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బహుమతులు అందజేయడం జరిగింది.వీరికి రోటరీ క్లబ్ తరఫున సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రెసిడెంట్ పోలేపల్లి సత్యనారాయణ, సెక్రెటరి బైసాని ప్రకాష్, దేవిశెట్టి హరీష్ బాబు, శబరీష్ సత్యం, మల్లేశ్వర్ రెడ్డి , ఎలిశెట్టి సురేష్ కుమార్, రత్నరాజు, మా టీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీని కలిసిన విద్యుత్ బిసి ఉద్యోగ సంఘం




**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** విద్యుత్ కార్పొరేట్ ఆఫీస్ లో లోతేటి శివశంకర్ ఐఏఎస్ సీఎండి / ఏపీఎస్పీడీసీఎల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ బిసి ఉద్యోగుల సమస్యలను వివరించడం జరిగింది. దీనికి గౌరవ సీఎం డి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిస్కం అధ్యక్షులు పివి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల రివ్యూ కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** అహోబిలం రోడ్డు ఆళ్లగడ్డ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి కె. సత్యనారాయణ కోవెలకుంట్ల ఆళ్లగడ్డ సబ్ యూనిట్ పరిధిలోని ఎం పి హెచ్ ఎ సీజనల్ వ్యాధుల పైన డెంగు మలేరియా మెదుడువాపు చికెన్ గున్న బోధకాలు వ్యాధుల గురించి రివ్యూ జరగడం జరిగినది. మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలు గురించి తెలియజేయడం జరిగినది. ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం వచ్చిన కేసులకు రక్త పూతలు మరియు ఆర్ డి టి కిట్ల ద్వారా పరీక్ష చేయించి చికిత్స అందించవలసిందిగా తెలియజేయడమైనది. మరియు ల్యాబ్ ను పరీక్షించి రికార్డులను రిపోర్టును పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి వై. శివచంద్రారెడ్డి మరియు మరియు కోవెలకుంట్ల సబ్ యూనిట్ అధికారి వి.విశ్వనాథ్ అర్బన్ వైద్యాధికారి నరసింహా పాల్గొన్నారు.

## రూ.5 లక్షల ప్రమాద భీమాపత్రాన్ని అందిస్తున్న యువనాయకులు వెంకట్



**పోడూరు, నవంబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కార్యకర్తల యోగక్షేమాలు పట్టించుకునే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. ఇటీవల కాలంలో రాజ మహేంద్ర వరంలో రోడ్ ప్రమాదానికి గురై మరణించిన పెనుగొండ కు చెందిన పూతినీడి ఏడుకొండలు కుమారుడు నరేష్ కు రూ 5 లక్షల ప్రమాద భీమాపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జెండాలను మోస్తూ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్న కార్యకర్తలకు కొండంత అండగా ఉండడమే తెలుగుదేశంపార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు . ఈకార్యక్రమంలో పెనుగొండ మండల టీడీపీ అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, కార్యదర్శి ఉప్పలపాటి చంటి, ఏడుకొండలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ఫైలేరియా వ్యాధిని అంతమొందించండి

మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి.



**బద్వేల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజలలో అవగాహన కల్పించి ఫైలేరియా వ్యాధిని పూర్తిగా లేకుండా చేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలం పుటాయిపల్లిలో ఫైలేరియా వ్యాధి పై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే జరిగింది. ఫైలేరియా వ్యాధిగ్రస్తులతో పరామర్శించి వైద్య పరంగా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ, వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే వెంటనే నయం చేయవచ్చు అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట్ల ,తడి ప్రదేశాలలో, బ్లీచింగ్, అప్డేట్, ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. ఆర్ఎంపీల వద్ద వైద్యం ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వసతులు ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, సిహెచ్ఓ సుస్మిత ,ల్యాబ్ టెక్నీషియన్ వి మహేంద్ర ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, రక్త పరీక్షలను చేయించుకున్నారు.

# ఒమ్మంగిలో రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమాలు పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ.

**కాకినాడ జిల్లా, నవంబర్ 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఒమ్మంగి లో రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమము స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, రైతు సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో మంగళవారం పర్యటించారు. నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తూ కర పత్రాలు పంచుతూ,పథక లక్ష్యాలు, ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తోందని. ఇది రైతుల పై భారం తగ్గించి, సమయానికి విత్తనాలు వేయడానికి, పంటలను సాగు చేసేందుకు ఉపయోగపడుతోంది. అన్నారు.. అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతులు పథకం




ఎంతో ఉపయుక్తంగా ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోకా అమృత, రాష్ట్ర ఖాదీ,విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, వైస్ చైర్మన్ సుంకర సోమరాజు భవాని, సిబిఎన్ ఆర్మీ నియోజవర్గ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ప్రత్తిపాడు



ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, సత్యం శెట్టి సీత బాబు, కొప్పన నాని, రామిశెట్టి మున్నిబు, టీవీ మెకానిక్ సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి దడాల నాగ మహేష్ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీలో ఎస్సీ కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు

**బద్వేల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ పాలెం దళితవాడకు మంచినీటి డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి లక్ష్మీపాలెం దళితవాడకు ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేయగా ఇటీవల కాలంలో మునిసిపాలిటీ అధికారులు చేతిపంపు రిపేరు చేశారని అయినా కూడా ఆ చేతి పంపు నీరు సరిగా రావడం లేదని దాని స్థానంలో మోటర్ బిగిస్తే బాగుంటుందని కమిషనర్ గారికి తెలియజేశారు. అలాగే బ్రహ్మ సాగర్ నీరు వచ్చే విధంగా కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని దీనివల్ల రోడ్ల ఆపరిశుభ్రమై చిన్న వర్షం



వచ్చినా రోడ్లపై మురికి చేరుతుందని దీనివల్ల పిల్లలు పెద్దలు రోగాల బారిన పడే అవకాశం ఉందని తక్షణం మంచినీటి సౌకర్యం వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. పట్టణ నాయకులు మునిరత్నం రమణ శంకర్ గ్రామస్తులు ప్రహల్లాద మహిళలు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విసితో వివిధ సమస్యలపై సమావేశమైన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.

**అనంతపురం, నవంబర్ 25 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) –** బుక్కరాయ సముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ముందుగా యూనివర్సిటీలో ఎంపీ మొక్కను నాటారు. అనంతరం యూనివర్సిటీలోనే వివిధ సమస్యల పైన వైస్ ఛాన్స్ లర్ ఎస్ఏ.కోరితో చర్చించి, విద్యార్థులకు మంచి విద్యను పెంచడానికి, నేటి యువతకు కావలసినటువంటి అన్ని రకాల స్కిల్స్ ను పెంచే కొత్త కోర్సును ఏర్పాటు చేయాలని ఎంపీ తెలియజేశారు. యూనివర్సిటీ కి సంబంధించినటువంటి అన్ని రకాల డెవలప్మెంట్ కి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. నేటి టెక్నాలజీతో ఆధునిక కోర్సులను పునరుద్ధరించాలని, విద్యార్థులకు మంచి విద్యతోపాటు, భవిష్యత్తులో వృత్తిపరమైనటువంటి నైపుణ్యాలను తీర్చిదిద్దాలని, అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీకి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విసి యూనివర్సిటీ కి సంబంధించినటువంటి యాక్టివిటీస్ ని వివరంగా ఈ సమావేశంలో తెలియజేశారు.



ఇంకా ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటివి కొన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అవి: యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ కొంత పూర్తయినదని, మిగతాది కూడా పూర్తి చేయించాలని కోరారు. యూనివర్సిటీ డ్రింకింగ్ వాటర్ సప్లై కి సంబంధించినటువంటి మరిన్ని పనులు పూర్తి చేయాలన్నారు. యూనివర్సిటీ పరిధిలోనే జంతులూరు టు కొర్రపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయించాలన్నారు. 24 ఎకరాల స్థలమును ఏర్పాటు కృషి చేయాలని, విద్యార్థులకు ఏటీఎం ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీ నిధుల ద్వారా బస్సు



షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు.– యూనివర్సిటీ విద్యార్థులకు మంచి భద్రతతో పాటు, మంచి ఆహారాన్ని అందించాలని విసికి మరియు సిబ్బందికి ఎంపీ తెలియజేశారు. యూనివర్సిటీకి సంబంధించినటువంటి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, యూనివర్సిటీ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీకి సంబంధించినటువంటి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు నూతన డిసిసి అధ్యక్షుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు

ఏఐసిసి అబ్జర్వర్ హెచ్ సి యోగేష్ జి

**కర్నూలు ప్రతినిధి నవంబరు 25 (ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూలు జిల్లాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లేనందు వల్ల కొత్త డిసిసి అధ్యక్షుడి కొరకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ కేంద్ర కమిటీ పరిశీలకులు ఏఐసిసి కార్యదర్శి శ్రీ హెచ్ సి యోగేష్ గారు తెలియజేశారు. శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీసిసి అబ్జర్వర్లు శ్రీ సాకే శంకర్ గారు మరియు సొంటి నాగరాజు గారితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యోగేష్ గారు మాట్లాడుతూ కొత్త డీసీసీని ఎన్నుకొనుటకు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీలో అర్హులైన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్లి నాయకులను కలుస్తాము. ప్రతి ఒక్క కాంగ్రెస్ మెంబర్ను, గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులను కలుస్తాము. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులను అనుబంధ సంఘాల నాయకులను కలుస్తామను. పీసీసీ డిసిసి లో పనిచేసిన పాతవారిని కలుస్తామనీ ఐదవ తేదీ లోపు డిసిసి అధ్యక్ష పదవి ఆశించి అభ్యర్థులకు ఎంతమంది బలపరుస్తున్నారు. ఆ నివేదికను అధిష్టానానికి పంపిస్తామని ఎక్కడెక్కడ డిసిసిలు లేని చోట పర్యవేక్షకులు వెళ్లి వారి అభిప్రాయాలు తెలుసుకుని నివేదికను అధిష్టానానికి తెలియజేస్తారని. ఈరోజు కర్నూలు డిసిసి కార్యాలయంలో కోఆర్డినేటర్లను అనుబంధ సంఘాల అధ్యక్షులను మండల కాంగ్రెస్ అధ్యక్షులను కలిసి వారి అభిప్రాయాలు తీసుకున్నాము. రేపటి నుండి నియోజకవర్గాల పర్యటన ఉంటుందనీ ప్రతిరోజు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు పర్యటిస్తాము. ప్రతిరోజు నివేదిక కేంద్ర కార్యాలయానికి పంపిస్తామని నాలుగు రోజులలో జిల్లాలోని నియోజకవర్గాలన్నీ పర్యటిస్తాము. 29 వ తేదీ వరకు కర్నూల్ డిసిసి అధ్యక్షుడి నియామకానికి అందరి అభిప్రాయాల మేరకు అధిష్టానం కొత్త డిసిసి నియామక ప్రక్రియ చేపడుతుందని మా పర్యటన వివరాలు ఈ విధంగా ఉంటాయని 26వ తేదీ ఉదయం 10 గంటలకు కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు టౌన్ లో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం. 27వ తేదీ ఉదయం 10 గంటలకు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశం, సాయంకాలం నాలుగు గంటలకు ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం. 28వ తేదీ ఉదయం 10 గంటలకు ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం. సాయంకాలం నాలుగు గంటలకు ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం. 29వ తేదీ ఉదయం 10 గంటలకు మంత్రాలయం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం. సాయంకాలం నాలుగు గంటలకు కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఉంటుందని యోగేష్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జి నాగ మధు యాదవ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎమ్మిగనూరు,పత్తికొండ,




కోడుమూరు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబిసి సెల్ చైర్మన్ డివి సాంబశివుడు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి వీరేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృ,ష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై మారుతీ రావు మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడాల ఆమానుల, డాక్టర్ సుభాన్ ఏసీ సెల్ మాజీ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్ డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శిలు దిలీప్ డొక, సయ్యద్ నవీద్ రియాజుద్దీన్ వార్డు ఇన్చార్జ్లు ఎన్ సుంకన్న కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం డబ్ల్యా సత్యరాజు అబ్దుల్ హై షేక్ మాలి భాష, సాయినాథ్,దేవి శెట్టి వీరేష్ శ్రీనిధ్ రాయల్, జాన్ సదానందం యు శేషయ్య, హుస్సేన్ భాష.మహిళా కాంగ్రెస్ బి హైమావతి, ఏ లలితమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## చర్చికి 30 బస్తాలు సిమెంటు అందచేసిన ధర్మారావు ఫౌండేషన్.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 25.** పాలకొల్లు నియోజకవర్గం లోని మట్టపర్రులో అదిఆంధ్ర పేటలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి సాయం చేయవలసిందిగా సంఘ సభ్యులు జలవనరుల శాఖ మాత్యులు డా.నిమ్మల రామానాయుడుని కోరగా 30 బస్తాల సిమ్మెంట్ ను తమ ధర్మారావు ఫౌండేషన్ నుండి ఇచ్చారు. ధర్మారావు ఫౌండేషన్ ఇచ్చిన 30 బస్తాల సిమెంట్ ను మంగళవారం ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్ కూటమి నాయకులు కేతా హరికృష్ణ యల్లమిల్లి వెంకటరావు తదితరులు చర్చి సంఘ సభ్యులకు అందచేశారు.

## డోన్ డి.ఎస్.పి పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్ ర్యాలీ




**డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 25** డోన్ డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ముఖ్యం గా ప్రాణం కాపాడుకోవడానికి హెల్మెట్ తప్పనిసరి అని తెలిపినారు. హెల్మెట్ పెట్టుకోవడం వలన ప్రమాద సమయంలో తలకి గాయం కాకుండా హెల్మెట్లు కాపాడుతాయని, అందువలన ప్రాణాలు పోయే అవకాశం తగ్గుతుందని తెలిపినారు. అలాగే కార్లలో కూడా సీటు బెల్టు తప్పకుండా ధరించాలని కోరినారు. మద్యం సేవించి ఎటువంటి వాహనాలు నడపకూడదని తెలిపినారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే 10,000 రూపాయలు ఫైన్ లేక మూడు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపినారు. ఈ ర్యాలీలో డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష మరియు డోన్ రూరల్ సీఐ రాకేష్ , పట్టణ ఎస్ఐ లు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్ మరియు పట్టణ, గ్రామీణ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం



**రుద్రవరం నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలం లో కోటకొండ, ఎల్లవత్తుల, చిన్నకంబలూరు గ్రామాలలో రైతన్న మీకోసం అనే కార్యక్రమం ను ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారి సుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి రైతుల వివరాలు నమోదు చేయాలనీ అలాగే రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు డ్రిప్, స్ప్రింక్లర్స్ పోర్టల్ లో నమోదుచేయాలనీ తెలిపారు .సిబ్బంది కి రైతుల అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## :-హౌసింగ్ లబ్దిదారులకు వెంటనే ఉపాధి హామీ కార్డులు మంజూరు చేయాలని.విజ్ఞప్తి...

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** గౌరవనీయులైన పామిడి మండలం గారికి. పామిడి పట్టణం, మరియు పామిడి మండలం లో ఉన్న హౌసింగ్ లబ్దిదారులకు ఉపాధి హామీ కార్డులు లేక హౌసింగ్ నిర్మించు కోవడానికి హౌసింగ్ సిబ్బంది నిరాకరిస్తున్నారు , ఆఫీస్ కు లబ్దిదారులు వచ్చి అడిగితే సర్వర్ పని చేయలేదని వివిధ కారణాలు చెప్పి నెలలు తరబడి తిప్పు తున్నారు హౌసింగ్ నిర్మించుకోవడానికి ఉపాధి హామీ కార్డు తప్పని సరి ఉపాధి హామీ కార్డులు లేక లబ్దిదారులు ఇళ్ళు నిర్మించుకుండా అలాగే ఖాళీగా ఉంచుకున్నారు నవంబర్ 30వరకు ప్రభుత్వం హౌసింగ్ నిర్మించు కోవడానికి అనుమతి ఇచ్చారు ఈనెల గడిస్తుంది తమరు వెంటనే చర్యలు తీసుకుని హౌసింగ్ లబ్దిదారులకు వెంటనే ఉపాధి హామీ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చాలా వివాహం అయినా వాళ్ళు ఉన్నారు ఇళ్ళు లేక బాడుగ ఇంట్లో ఉంటూబాడుగ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు కూటమి ప్రభుత్వం వెంటనే దివ్యాంగులకు, వృద్ధులకు, న్యాయం చేయాలని విజ్ఞప్తి...



## మాచినేని పల్లి పాల సొసైటీ ఎన్నిక ఫారం 7 విడుదల చేసిన ఎన్నికలఅధికారులు

**రుద్రవరం నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** మాచి నేని పల్లె పాల ఉత్పత్తుల సహకార సంఘం ఎన్నికల అధికారి ప్రతాపరెడ్డి మంగళవారం ఫారం 7 విడుదల చేశారు. ఎం జల్లయ్య, ఎస్వీ జగన్మోహన్ రెడ్డి లు ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల గుర్తులు కేటాయించలేదని ఆయన విడుదల చేసిన ఫారం 7 ధృవీకరణ పత్రంలో వెల్లడించారు. ఉపసంహరణ అనంతరం పాలకవర్గ సభ్యుల పదవికి పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు మాత్రమే పోటీకి అర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు



# కుల పంచాయతీల పేరుతో కొందరు కుల పెద్దలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని మహిళలపై అవమానకరంగా మాట్లాడటం బాధాకరం

స్వామి దాసు మాదిగ
మోతి కుళ్లాయమ్మ కుటుంబానికి ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ రక్షణ కమిటీలు అండగా ఉంటాయి: స్వామి దాసు మాదిగ



**గుంతకల్లు నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** కుల పంచాయతీల పేరుతో కొందరు కుల పెద్దలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని మహిళలపై అవమానకరంగా, అసభ్యక రంగా, మాట్లాడటం బాధాకర మని,మోతి కుళ్లాయమ్మ కు జరిగిన అన్యాయంపై వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ రక్షణ కమిటీ, పౌర హక్కుల సంఘం, ఎస్సీ ఎస్టీ జేఏసీ, ఏపీ సంచరత్యాతుల సంఘం లు అండగా ఉంటాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవీల్ స్వామి దాస్ మాదిగ,ఎస్సీ ఎస్టీ రక్షణ కమిటీ గుంతకల్ డివిజన్ అధ్యక్షులు ఎం.మహేంద్ర,పౌర హక్కుల సంఘం జిల్లా నాయ కులు వి.ఆదినారాయణ,ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్లు టౌన్ కార్యదర్శి జన్నే మస్తానయ్య, ఏపీ సంచార్జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అయిన వై శ్రీనివాసులు తెలిపారు. స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం నందు కథల వీధిలో కాపురం ఉంటున్న మోతి కుళ్లాయమ్మ వారి తండ్రిగారు అయిన మోతి చిన్న మారెన్న కుటుంబాలను వారి కుల పెద్దలు కూతురు కాపురం విషయంలో భార్య, భర్త చిన్నపాటి గొడవ ను, కుల పంచాయతీ పెట్టి కుల పెద్దలు కుల పంచాయతీలో మోతీ కుళ్లాయమ్మను తిట్టడం కొట్ట డం అసభ్యంగా దూషించడం జరిగిందని,ఈ విషయం పైన స్థానిక అనంతపురం జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు ఇవ్వ డం జరిగింది.ఈ అర్జీపై ఫిర్యాదు పై కుల పెద్దలు అయిన కొందరు గుంతకల్లు కథల వీధిలో కుల పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి పత్రిక, మీడియా సమక్షం లో కుళ్లాయమ్మ ను వారి తండ్రి ని, మోతి కుళ్లాయ మ్మ వ్యక్తిగత జీవితంపై వారి క్యారెక్టర్ పై అసాల్టు చేస్తూ కుల పెద్దలు ఆమెను అసభ్యం గా చిత్రీకరిస్తూ పత్రిక,మీడి యా సమక్షంలో మోతీ కుళ్లాయమను అవమాన కరంగా,అసభ్యకరంగా కుల పెద్దలు మాట్లాడడం జరిగింది. ఈ విషయంపై స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మోతే కుళ్లాయమ్మ పోలీసు వారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగినది. గౌరవ కలెక్టర్ వారికి ఇచ్చిన ఫిర్యాదుపై,స్థానిక పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదు మీద ఇంతవరకు ఎటువంటి చర్య లు తీసుకొనలేదని,స్థానిక ప్రజా సంఘాల నాయకుల దగ్గర మోతి కొల్లాయమ్మ గోడును, ప్రజాసంఘాల నాయకులకు వారికి జరిగిన అన్యాయమును వివరించడం జరిగింది.ఈ విషయంపై మోతీ కొల్లాయమ్మకు జరిగిన అన్యా యం పై,ఆమెకు జరిగిన అవమానాలపై తీవ్రంగా ఖండిస్తున్నామని,స్వాతంత్ర్యం వచ్చి,78 సంవత్సరాలు పైబడి న ఇంకా కుల కట్ట బాట్లు కుల పంచాయతీలు కొందరు కుల పెద్దలు చట్టాన్ని తమ చేతు ల్లోకి తీసుకొని ఈ విధంగా మహిళలపై అవమానకరంగా అసభ్యకరంగా మహిళల క్యారెక్టర్ని అసాల్టు చేస్తూ మాట్లాడడం పూర్తిగా ఖండిస్తున్నామని స్వామి దాస్ మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ రక్షణ కమిటీ గుంతకల్లు డివిజన్ అధ్యక్షులు ఎం. మహేంద్ర మాట్లాడుతూ మోతి కుళ్లాయమ్మకు జరిగిన అన్యా యాలపై వివక్షపై కుల పెద్దలు వ్యవహరించిన తీరు బాధా కరం. కుల పెద్దలపై మోతి కొల్లాయమ్మ ఫిర్యాదు పై తక్షణ మే చర్యలు చేపట్టి మూతి కుళ్లాయమ్మకు వారి కుటుంబా నికి ప్రభుత్వ అధికారులు పోలీసులు న్యాయం జరిగేంత వరకు అండగా ఉండాలని తెలిపారు. పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వి ఆదినారాయణ మాట్లాడుతూ నేటికీ కుల పంచాయతీల పేరు తో కుల పెద్దలు వ్యవహరిస్తు న్న తీరు అమానుషం మోతి కుళ్లాయమ్మ కీ,పౌర హక్కుల సంఘం వారికి న్యాయ జరిగే వరకు అండగా ఉంటుందని వారికి జరిగిన అవమానాలను ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్లు టౌన్ కార్యదర్శి జన్నే మస్తానయ్య మాట్లాడుతూ మోతి కుల్లయ మ్మ కు జరిగిన అన్యాయంపై పోలీసు వారి సమగ్రంగా విచారించి చట్ట పరిధిలో చర్యలు తీసుకొని, భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాధికారుల ను డిమాండ్ చేయడమైనది. ఏపీ సంచార్జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. శ్రీనివాసు లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం మహిళలు కు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నా యని మహిళలను బాధించ డం,వేధించడం పై ఏపీ సంచా ర్జాతుల సంఘం పూర్తిగా ఖండి స్తున్నాం మోతీ కుళ్లాయమ్మ వారి తండ్రిగారైన మోతీ చిన్న మారెన్న కుటుంబాలకు ఎల్లవే ళలా ప్రజాసంఘాల నాయకు లు అందరూ కూడా అండగా ఉంటామని వారికి న్యాయం జరిగేంత వరకు వారికి తోడుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

# రైతన్న...మీకోసం. ప్రభుత్వం రైతులు ప్రభుత్వం.

## టీడీపీ అధ్యక్షులు కాశీం వలి



**నందవరం నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** మాచాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం మరింత దూకుడు పెంచింది. మండల టిడిపి కన్వీనర్ కాసివాలి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 'రైతన్నా.. మీ కోసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల ఇళ్లకు నేరుగా వెళ్లి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు 'పంచసూత్రాల' అమలు ద్వారా కలిగే లాభాలను వివరించనున్నారు. రైతులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ విధానాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు.గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం, అనుబంధ శాఖలు, మార్కెటింగ్ అధికారులు, సిబ్బందితో కలిపి సుమారు 10 వేల మందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అమలుపై లోతైన చర్చ జరిగింది. రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలని సీఎం ఆదేశించారు.సీఎం మాట్లాడుతూ గత 17 నెలలుగా రైతులు, వ్యవసాయాన్ని ముందుకు తీసుకొచ్చాం. 'అన్నదాతా సుఖీభవ - పీఎం కిసాన్' కింద 46.50 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశాం. బిందు సేద్యం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలతోపాటు ఇప్పుడు పంచసూత్రాలతో రైతులకు మరింత మేలు చేకూరుస్తున్నాం. పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, ఆక్వా, ఉద్యానవన, సెరికల్చర్ రంగాల రైతులకు కూడా ఈ అవగాహన అందాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి, భూసార రక్షణతోపాటు ఆరోగ్యాన్ని కాపాడాలి. రైతు బజార్లలో ప్రకృతి ఉత్పత్తులకు ప్రత్యేక స్థానం కల్పించాలి" అని పేర్కొన్నారు. పురుగుమందుల అధిక వినియోగం నష్టాలు, సేంద్రీయ విధానం ద్వారా విదేశీ మార్కెట్లలో డిమాండ్, భూసార పరీక్షలు, సమర్థ నీటి నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి అంశాలను రైతులకు ఇంటింటా వివరించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు నిర్వహించి, రైతుల సమస్యలు నేరుగా తెలుసుకునేలా ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. పేట టీడీపీ సామిల్. సత్తిరెడ్డి. బడే సాబ్ మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 ( ప్రజా జ్యోతి న్యూస్ )** ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామం లో రైతు "వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల" ఆధ్వర్యం లో నిర్వహించిన "రైతన్నా - మీకోసం" కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ లో రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం పాంప్లెట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం లో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి అవగాహన కల్పిస్తున్న పాణ్య ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,ఎంపిడిఓ,మండల వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివిఎంసి సమావేశాలకు రాని పలు శాఖల అధికారులపై చర్యలు

తీసుకోవాలని ఆర్డిఓ శ్రీనివాసులును కోరిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** డివిఎంసి సమావేశాలకు రాని పలు శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని మంగళ వారం ఎంపీడీవో కార్యాల యం నందు జరిగిన సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులను కోరిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం జరిగిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సమావేశంలో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు అఘాయి త్యాలు నివారణకు జరిగే సమావేశాలకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్, వైద్య,దేవాదాయ, శాఖలపై చర్యలు తీసుకోవా లని ఆర్డిఓ ని కోరడం జరిగింది. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన వారే ఎక్కువ ఉన్నారని కార్మికులు విధులు నిర్వర్తించే క్రమంలో చేతులకి గ్లౌజులు మరియు మాస్కులు షూ లేకోకుండా పనిచేస్తున్న వాళ్లకి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా పనిచేయుచు కుంటు వారు అనారోగ్యాల బారిన పడేందుకు కారణం అవుతున్న పలు శాఖ లపై చర్యలు తీసుకోవాలని డివిఎంసి మెంబర్ హరిప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసు లు,డిఎస్పి శ్రీనివాస్, డిడిఓ విజయలక్ష్మి మరియు సిఐలు ఎస్ఐలు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి కంది పంటను పరిశీలించిన ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త



**నవంబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఏరువాక కేంద్రం, కడప ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో అమలు చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాల పరిశీలనలో భాగంగా ఆచార్య ఎన్.జి వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రధాన శాస్త్రవేత్త డా. టీ. గోపీకృష్ణ కడప మండలంలోని కంది పంటలో ఎల్ ఆర్ జి 454 చిరుసంచుల ప్రదర్శన పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా మినికిట్ ప్రాంతాల్లో పంట పెరుగుదల, మొక్కల ఆరోగ్యం, పువ్వులదశ, గింజల ఏర్పాటుతో పాటు వ్యాధి అలాగే పురుగు శత్రువుల ప్రభావాన్ని పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అనుభవాలను సేకరించారు. నూతన రకమైన ఎల్ ఆర్ జి 454 పంటలో మొక్కల సమానమైన పెరుగుదల, ఎక్కువ పళ్ల సంఖ్య, గింజల నింపుదల మంచి స్థాయిలో ఉండటం సానుకూల సంకేతమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే విధంగా, ఎస్ ఎం జి ఆర్ మా తమ్ముడు వాళ్ళ బామ్మర్ది చేసుకున్న వ్యవసాయ కళాశాల, ఉదయగిరి నుండి ఆర్ ఎ డబ్ల్యూ ఇ పి కార్యక్రమం కింద శిక్షణ పొందుతున్న విద్యార్థుల కార్యక్రమాలను కూడా డా. గోపీకృష్ణ సమీక్షించారు. విద్యార్థులు రైతులకు అందిస్తున్న విస్తరణ సేవలు, పంట పరిరక్షణ సలహాలు, సాంకేతిక మార్గదర్శకాలు, రికార్డు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాల్సిన అవసరాన్ని, నీటి సంరక్షణ, సమయానికి పురుగు/వ్యాధి నిర్వహణ, విత్తన శుద్ధీకరణ మరియు పంట పోషకాలు సమతుల్యంగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం డాక్టర్ అండ్ కృష్ణప్రియ కోఆర్డినేటర్, రైతులు ఆర్ ఎ డబ్ల్యు ఇ పి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమా రామలింగేశ్వర ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం వద్ద కార్తీకమాసం ముగింపు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రేగిడి లక్ష్మీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ,అన్ని దానాలల్లో కన్నా అన్నదానం మహా గొప్పదన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన.




**కంబదూరు నవంబర్ 25(ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు రాజకీయంపై అవగాహన కల్పించడం కోసం ఎమ్మెల్యే, ను ఎలా ఎన్నుకుంటారు. ఎంపీ,లను ఎలా ఎన్నుకుంటారు. మంత్రులను ఎలా ఎన్నుకుంటారు. మరియు ముఖ్యమంత్రిని ఎలా ఎన్నుకుంటారు. అనేదానిపై పూర్తి అవగాహన కల్పించడం కోసం జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం నమూనా పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఓటు ఎలా వేయాలి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి అన్నదానిపై పూర్తి అవగాహన కల్పిస్తూ ఒక నమూనా బ్యాలెట్ పై ఎంపీ,కి ఓటు, మరో నమూనా బ్యాలెట్ పై ఎమ్మెల్యే,కి ఓటు, ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల చేత ఓటు వేయించి రాజకీయంపై అవగాహన కల్పించామని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ మాన్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు.



**రుద్రవరం నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలోని ఆలమూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో లైన్మెన్ శ్రీనివాసులుప్రజల నుంచి అక్రమంగా డబ్బులు చేస్తున్నారని విద్యుత్తు ఉన్నతాధికారులకు ప్రజలు ఫిర్యాదు చేశారు. కొత్త మీటర్లు ఆన్లైన్లో చేసుకోండి నేనే చేస్తాను నాకు ఇవ్వండి నేను అప్లై చేసి మీకు కొత్త మీటర్ ఇస్తాను అంటూ ప్రజల దగ్గర నుంచి డబ్బులు తీసుకుని ప్రజలకు మీటర్ ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా ఫోను చేస్తే లిఫ్ట్ చేయకుండా నాకు ఏమి సంబంధం లేదని అంటున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు వేరే చోట ఇలాగే చేస్తా ఉంటే ట్రాన్స్ఫర్ చేసి ఇప్పుడున్న చోటికి పంపించారన్నారు. అయినా ఇక్కడికి వచ్చిన తన ప్రవర్తన మార్చుకోకుండా అధికారులు చెప్తా వు న్న వినకోకుండా ఉన్నారు. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఈ విషయం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా డిస్ట్రిక్ట్ చైర్మన్ సురేంద్ర ఆదేశాల మేరకు డిస్టిక్ మీడియా సెక్రటరీ రాజ వర్ధన్ నాయుడు జాగర్లమూడి ప్రజల నుంచి కంప్లైంట్ తీసుకొని రుద్రవరం అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఆళ్లగడ్డ ఏడిసుబ్రహ్మణ్యం ఆఫీసుకు వెళ్లి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.భాదితులకు సత్వరం న్యాయం చేయాలని ఇలాంటి లైన్మెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డిమాండ్ చేస్తున్నామన్నారు.

## లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం..

లిమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంకా నాగేశ్వరరావు.



**జి.కొండూరు:(నవంబర్ 25,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పంచ సూత్రాల అమలుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జి.కొండూరు మండల తెదేపా అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంకా నాగేశ్వరరావులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆదేశాల మేరకు జి.కొండూరు మండలంలో ఈ కార్యక్రమాన్ని అన్ని చోట్లా విస్తృతంగా చేపట్టినట్లు వెల్లడించారు.రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా, నూతన, లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించి, సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా నే ప్రధాన కార్యదర్శి లంకా నాగేశ్వరరావు (నాని) మాట్లాడతూ..పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వంటి వాటిపై కూడా రైతులను చైతన్య పర్చుతున్నట్లు వెల్లడించారు.ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మైలవరం ఏడీఏ, ఏవో సూరిబాబు, గరికపాడు వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు, కవులూరు నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, చెరుకూరి గంగాధరరావు, బొర్రా అశోక్, తాటికొండ భాస్కరరావు, గరిమెళ్ళ శ్రీనివాసరావు, బొర్రా భూ శంకరరావు, గరిమెళ్ళ కృష్ణ, భోగినేని సురేంద్ర, సునీల్, దొప్పల బుజ్జిబాబు, హనుమంతరావు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవలను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం

- ఎ.బి.ఐ ఎజిఎం సాహూ




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవడం ఎంతైనా అభినందనీయమని భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్.బి.ఐ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి.బి.సాహూ అన్నారు. స్థానిక సాయి మెడికల్స్ నిర్వాహకులు ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ బ్యాంకు వి.ఐ.పి ఉత్తమ ఖాతాదారునిగా గుర్తించి, ఎంపిక చేసిన సందర్భంగా ఎ.జి.ఎం సాహూ స్వయంగా మెడికల్స్ యూనిట్ ను ఆకస్మికంగా సందర్శించి సాయికుమార్ ను అభినందించారు. ఆర్.బి. ఐ తీసుకున్న రిపోర్ట్ ఆధారంగా సాయి మెడికల్ ఉత్తమ షాప్ గా గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. బ్యాంకుకు చెల్లించాల్సిన రుణ బకాయిలను సకాలంలో, సక్రమంగా చెల్లించడంతో పాటు బ్యాంకులో డిపాజిట్లను వేసి బ్యాంకుకు తోడ్పాటును అందించడం విశేషమని కితాబునిచ్చారు. సాయికుమార్ ఆదర్శప్రాయంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.వివిధ అంశాల ప్రాతిపదికగా ఆయనను ఉత్తమ ఖాతాదారునిగా ఎంపిక చేశామన్నారు. సాయి మెడికల్ అభివృద్ధికి ఎస్.బి. ఐ పొందూరు బ్రాంచ్ నుండి 10 లక్షలు లోన్ గా ఇచ్చేందుకు నిర్ణహం తీసుకున్నట్లు మేనేజర్ ప్రసాద్ రావు తెలియజేశారు. ఎ.జి.ఎం సాహూ వెంట స్థానిక ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ సి.హెచ్.ప్రసాదరావు, డెప్యూటీ మేనేజర్ (అడ్వాన్సెస్)మక్కా హేమంత్ కుమార్ ఉన్నారు.ఇదే విధంగా ఇక ముందు కూడా బ్యాంకు శాఖకు తోడ్పడగలనని సాయికుమార్ నివేదించారు.

# "మేయర్ వైకాపాలో లేదు"

**నవంబర్ 25 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ వైసిపి ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి.

**మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ:**

నెల్లూరు నగర మేయర్ పై అవిశ్వాస తీర్మానంపై తెలుగుదేశం పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నాం. గత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నెల్లూరు నగరంలోని 54 డివిజన్ లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్విప్ చేసింది. జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఫామ్ పై గెలిచిన గిరిజన మహిళ పొట్లూరి స్రవంతిగారిని నెల్లూరు నగర మేయర్ గా చేసుకున్నాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లడంతో, మేయర్ ఆయన వెంట నడిచారు. నెల్లూరు నగర మేయర్ తన తప్పును తెలుసుకొని తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెప్పి, కొన్ని రోజులు కొనసాగిన విషయం అందరికీ తెలిసిందే! కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నెల్లూరు నగర మేయర్ రాజీనామా చేశారు. పార్టీలో చేర్చుకుంటామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయిపించి, పార్టీలోకి తీసుకోకుండా, ఒక గిరిజన మహిళా మేయర్ ను తెలుగుదేశం నాయకులు మోసం చేశారు. మాకు సంబంధం లేని, పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోయిన నెల్లూరు నగర మేయర్ గారిని మా పార్టీకి ఆపాదిస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులు ముడిపెట్టడానికి ప్రయత్నించడం సరైన పద్ధతి కాదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడితే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఎలా తగులుతుందో తెలుగుదేశం నాయకులకే తెలియాలి. అమాయక గిరిజన మహిళను గద్దె దించడానికి అధికార పార్టీ నాయకులు అవినీతి నిందలు వేయడం తగదు. జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన బీఫామ్ పై గెలిచిన కార్పొరేటర్లు పార్టీ ఫిరాయించి, నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం ఎక్కిన చెట్టుకొమ్మని నరుక్కోవడమే. తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించిన కార్పొరేటర్లకు రాజకీయ భిక్ష పెట్టింది, జగన్మోహన్ రెడ్డి గారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలుగుదేశం పార్టీలో ఉన్నట్లు ప్రకటించిన 40 మంది కార్పొరేటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఫామ్ పై గెలిచిన కార్పొరేటర్లు కాదా!, తెలుగుదేశం పార్టీలో గెలిచిన ఒక్క కార్పొరేటర్ అయినా ఉన్నాడా! ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, వారిని తెలుగుదేశం పార్టీలోకి తీసుకోవడం నిజమైన విజయమవుతుందా! వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను కొనుగోలు చేసి, నెల్లూరు తెలుగుదేశం నాయకులు చంద్రబాబుకు గెలుపు పేరిట దొంగ కానుకలు ఇస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గెలిచిన కార్పొరేటర్లను, తమ పార్టీలోకి లాక్కొని, అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సుదీర్ఘ చర్చలు నిర్వహించడాన్ని చూసి ప్రజల అస్యహించుకుంటున్నారు. మంత్రి నారాయణకు ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ అనుభవం లేదు. మంత్రి నారాయణకు తమ పార్టీ నాయకులను గెలిపించుకోవడం చేతకాక, వేరే పార్టీలో గెలిచిన వారిని అధికారాన్ని ఉపయోగించి, పోలీసులను పెట్టి లాక్కోవడం అలవాటు. పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్ల చేత రాజీనామా చేయించి, ఎన్నికలకు వెళ్లి తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిపించుకోవాలని మంత్రి నారాయణకు, రూరల్ ఎమ్మెల్యేకి సవాల్ విసురుతున్నాం. పాలనను, అభివృద్ధిని చూపించి, ప్రజాక్షేత్రంలో ఓట్లు వేయించుకోవాలని తెలుగుదేశం నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, తిరిగి తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచే దమ్ము, పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లకు లేదు. నెల్లూరు జిల్లాలో జెడ్పి చైర్మన్ తో పాటు, జెడ్పిటిసి సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉండడంతో, తెలుగుదేశం పార్టీకి అధికారం ఉన్నా, జిల్లా పరిషత్ చైర్మన్ పదవి జోలికి రాలేకపోతున్నారు. నెల్లూరు నగర కార్పొరేటర్ల మాదిరిగా, జెడ్పిటిసి సభ్యులు ఆస్థాయిలో అధికారానికి అమ్ముడుబోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో పోరాటాలతో పుట్టిన పార్టీ. నెల్లూరు నగర మేయర్ గా ఒక గిరిజన మహిళకు అవకాశం కల్పించడంతోపాటు, డిప్యూటీ మేయర్ గా ముస్లిం మైనారిటీ నేతకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవి ఇచ్చింది. ముస్లిం మైనారిటీలకు నెల్లూరు నగర శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడంతో, డిప్యూటీ మేయర్ పదవికి ఖలీల్ అహ్మద్ రాజీనామా చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా, డిప్యూటీ మేయర్ పదవిని ముస్లిం మైనారిటీలకే కేటాయించి, పోరాటం చేశాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, అధికార పార్టీ నాయకులు ఎన్ని చిత్రహింసలు పెట్టినా, ఇబ్బందులు పెట్టినా, చాలామంది కార్పొరేటర్లు వేధింపులన్నింటిని తట్టుకొని గట్టిగా నిలబడ్డారు. జగన్మోహన్ రెడ్డి గారి పట్ల నిజాయితీగా, నిబద్ధతతో నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం ప్రాణం కూడా ఇచ్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుంది. అమాయక గిరిజన మహిళ అయిన మేయర్ ను ప్రలోభ పెట్టి, అధికార పార్టీ నాయకులు అవినీతి ఆరోపణలు చేస్తూ, బలి చేయడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న



నాయకులకు, కార్యకర్తలకు, ప్రతిపక్షంలో ఉన్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది.

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ:**

జిల్లాలో నారాయణ గారు మంత్రిగా ఎప్పుడు పనిచేసినా, ఫ్యాన్ గుర్తుపై గెలిచిన వారిని మభ్యపెట్టి, తెలుగుదేశం పార్టీకిలోకి తీసుకునేందుకు తాపత్రయపడతారు. మంత్రి నారాయణ గారికి డబ్బులు ఉన్నాయనే అహంకార ధోరణి సబబు కాదు. నారాయణ గారు ప్రతిపక్షంలో ఎన్నడూ ప్రజలతో కలిసి నడిచిన దాఖలాలు లేవు కాబట్టే, నేడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలకు అవసరమైన ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం నెల్లూరు నగరంలో జరగడం లేదు. మంత్రి నారాయణ గారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాలను సైతం అర్థంచేసుకోకుండా, రాజకీయం చేస్తున్నారు. 2014-19 మధ్యకాలంలో మంత్రిగా నారాయణ గారు జెడ్పిటిసి సభ్యులను కార్పొరేటర్లను తమ పార్టీలోకి లాక్కునే ప్రయత్నం చేశారు. 2024లో కూడా చంద్రబాబు, లోకేష్ ల వద్ద తన ఘనతగా చూపించుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గెలిచిన కార్పొరేటర్లను కొనడాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. నెల్లూరు నగరంలో వెనుకబడిన యానాది కులానికి చెందిన మహిళకు మేయర్ గా, మైనారిటీలకు డిప్యూటీ మేయర్ గా అవకాశం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో అందరికీ మంచి జరుగుతుందని అందరూ భావిస్తున్నారు.

**ఆనం విజయకుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ:**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక గిరిజన మహిళకు మేయర్ పదవితో పాటు, 54 మందికి కార్పొరేటర్లుగా అవకాశం వచ్చింది. నెల్లూరు నగరంలోని కార్పొరేటర్లు అందరూ ప్రజల విశ్వాసం పెట్టుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లు. అధికార పార్టీ నాయకులు, ప్రలోభాలకు గురైన కార్పొరేటర్ల సహాయంతో, ఒక గిరిజన మహిళ గొంతు కోయడానికి ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకులను నమ్ముకున్న గిరిజన మహిళకు అవినీతి మరకను అంటించి, గద్దె దించేందుకు అధికార పార్టీ అవిశ్వాసం పెట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధించేంత వరకు పోరాడుతాం





**కర్నూలు ప్రతినిధి నవంబర్ 25 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష జిల్లా సస్యశ్యామలం చేసేందుకు ప్రతి ఒక్కరూ కదిలిరావాలి జిల్లా ప్రగతికి గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారానే బలమైన పునాది పడుతుందని, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించేంత వరకు పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అన్నారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద జల సమర దీక్ష చేపట్టిన ఆయనకు రెండో రోజు రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, పులకుర్తి భాస్కర్ రెడ్డి, సుంకన్న, సిపిఎం పార్టీ నాయకులు రామకృష్ణ,ఏపీ సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి,కర్నూలు మేధావుల ఫోరం కన్వీనర్ మన్సూర్ రహేమాన్,డిప్యూటీ మేఊ సిద్ధారెడ్డి రేణుక,కార్పొరేటర్ విక్రమసింహ రెడ్డి,టీచర్స్ యూనియన్ నాయకులు రత్నం, భజరంగదళ్ ప్రతాపరెడ్డి, సిపిఎం, జర్నలిస్టు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ..కర్నూలు నగరంతో పాటు పరిసర గ్రామాల్లో 10 లక్షల మంది ప్రజలకు, 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించడం ద్వారా జిల్లా అన్ని రంగాల్లో వృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహద పడుతుం దన్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాసంఘాలు, రైతులు, యువత విద్యార్థులందరూ కలిసి వస్తేనే ప్రభుత్వాలు దిగి వస్తాయన్నారు. కార్యక్రమంలో కేపియస్ నాయకులు హరినాథ్, శ్రీనివాసులు, నౌషద్, రామాంజనేయులు, ప్రేమ్, భార్గవ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా కూటమి ప్రభుత్వం



వెంకటాచలంలో నిర్వహించిన చేతన 4.0 ర్యాలీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**నవంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ శిబిరం ప్రారంభం సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండటం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఆడపడుచులను ఎడ్యుకేట్ చేయడానికి జెండర్ రిసోర్స్ సెంటర్లు దోహదం చేస్తాయి. మహిళలకు సమాజంలో చెప్పుకోలేని పరిస్థితులు ఎదురైతే తమ వేదనను వినిపించే వేదికలుగా నిలుస్తాయి. బాధితులు ఏ ప్రక్రియలో ముందుకు సాగితే న్యాయం దక్కుతుందో అవగాహన లభిస్తుంది. మహిళలకు అన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులుకు బ్యాంకు లింకేజీ రుణాలు భారీ స్థాయిలో అందిస్తున్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోని 1155 గ్రూపులకు రూ.145.97 కోట్లు రుణాలు అందాయి. స్త్రీనిధి ద్వారా రూ.22.60 కోట్లు రుణాలు పొందారు. 61042 మంది మహిళలు పొదుపు లక్ష్మి గ్రూపుల్లో సభ్యులుగా ఉండటం గొప్ప విషయం. కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కొండ్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు



బట్ట తిమోతి, బట్ట ఇసాక్, బట్ట మోషే, తోటపల్లి సుబ్బారావు, బల్లి శ్రీనివాసులు, టి.సుబ్రహ్మణ్యం, దశయ్య మరియు వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. అందరం కలసికట్టుగా ఒక్కతాటిపై ఉండి, ప్రజలకు అందుబాటులో ఉందాం. నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న ప్రతిఒక్కరికి అండగా ఉంటా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు ఒంటేరు విజయ్ కుమార్, కరణం అశోక్, అల్లం సునీల్ యాదవ్, పరంధామిరెడ్డి, బత్తల శేఖర్, గంధం మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి. ఎ.సి.ఎస్ నూతన భవన నిర్మాణం పై అధికారులతో ఎమ్మెల్యే కూన రవి సమీక్ష



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన భవన నిర్మాణం కొరకు ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆమదాలవలస లో రవికుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ మేరకు భవన నిర్మాణం ప్రణాళిక గురించి హారిక కన్స్ట్రక్షన్స్ , సుడా అధికారులతో , పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగతిన భవన నిర్మాణం చేపట్టి రైతులకు సేవలను అందించాలన్నారు. నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు.

## ఘనంగా బివిఎస్ మండల అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు



**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ పట్టణంలోని బివిఎస్ నియోజకవర్గ కార్యాలయంలో తుగ్గలి మండల బివిఎస్ అధ్యక్షులు వివి నాయుడు పుట్టినరోజు సందర్భంగా బివిస్ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి అంజి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు పుచకలమాడ రాముడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చక్రాల శీను, పత్తికొండ మండల అధ్యక్షుడు కనకదిన్నె ఈరన్న, పత్తికొండ గ్రామ యూత్ నాయకుడు నల్లబోతుల మహేష్, అడ్వకేట్ హరికృష్ణ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## డీఈవోను తొలగించాలంటూ ఎమ్మిగనూరులో పోస్ట్ కార్డు విన్నపం




**ఏమ్మిగనూరు నవంబర్ 25(ప్రజా జ్యోతి ):** శామ్యూల్ పాల్ అడ్డు దారిలో కర్నూలు డీఈవోగా పదోన్నతి పొంది జిల్లాలో విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారని పీడీఎస్యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ఆరోపించారు. ఈ మేరకు ఎమ్మిగనూరులోని పోస్ట్ ఆఫీస్ వద్ద విద్యా శాఖ మంత్రి లోకేశ్కు పోస్ట్ కార్డుల ద్వారా విన్నవించుకున్నారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోకేష్ వెంటనే స్పందించి, కర్నూలు ను మార్చాలన్నారు.

## కడప నగరపాలక సంస్థ కమిషనర్ పర్యటన



**కడప జిల్లా ప్రజా జ్యోతి నవంబర్ 25.** కడప నగరం లోని పలు ప్రాంతాల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల స్థితిగతులను కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈ రోజు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఉదయం జరిగిన తొలి పర్యటనలో భాగంగా అల్మాస్పేట (37వ డివిజన్) ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అక్కడ చెత్తకుప్పలు పేరుకుపోతున్న పాయింట్లను గమనించిన కమిషనర్, సంబంధిత సానిటేషన్ సెక్రటరీలకు వెంటనే శుభ్రపరిచేలా ఆదేశాలు జారీ చేశారు. తర్వాత 21వ డివిజన్ పరిధిలోని ఎస్వీ డిగ్రీ కాలేజీకి వెళ్లే వంతెన క్రింద పందులు సంచరిస్తూ ప్రజా ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ మరియు సానిటేషన్ విభాగాలకు ఆదేశాలు ఇచ్చారు. ఇక లివైఎస్ఆర్ కాలనీ సమీపంలోని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. పనులు మందగించిన ఈ ప్లాంట్ను త్వరితగతిన పూర్తిస్థాయిలో నిర్వహణలోకి తీసుకురావాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.తరువాత టిడ్కో భవనాల నిర్మాణ పురోగతిపై టిడ్కో అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమాలోచన నిర్వహించిన కమిషనర్, అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. నిర్ణయించిన గడువులోపే పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప నగరపాలక సంస్థ

# జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు

పర్యాటక ప్రదేశాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన

పర్యాటకరంగ అభివృద్ధితోనే జిల్లా అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్



**నెల్లూరు, నవంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, చారిత్రాత్మకంగా పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకుని, పర్యాటక ప్రదేశాలను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పర్యాటకశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో లంకా దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధనలో పర్యాటకరంగం అభివృద్ధిని కీలక భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాస్కీ వంటి పథకాల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తూ వికసిత్ భారత్ కోసం సంకల్పిస్తున్నారని చెప్పారు. జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి సాధించడం ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచవచ్చన్నారు.

**మైపాడు బీచ్ అభివృద్ధికి 77 లక్షలతో ప్రణాళికలు**

ఆధునిక హంగులతో సముద్ర తీరప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవకాశాలు జిల్లాకు ఉన్నాయన్న లంకా దినకర్, మైపాడు బీచ్ పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం ఉన్నా అరకొర మౌలిక సదుపాయాల వల్ల పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. మైపాడు బీచ్ వద్ద ముందస్తుగా ఇప్పుడున్న సదుపాయాల ఆధునీకరణకు 77 లక్షల రూపాయలు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారని చెప్పారు. పెన్నా నది ఒడ్డున నెల్లూరు పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో పల్లిపాడు వద్ద " పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం అభివృద్ధి పనులకు 26.04 కోట్లతో డిపిఆర్ తయారు చేసినట్లు చెప్పారు. బకింగ్‌హామ్ కెనాల్ అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు చెప్పారు. దీంతో సముద్రంతో కనెక్టివిటీ కలిగి పర్యాటకులు ఆకర్షితులవుతారని చెప్పారు.

**ఉదయగిరిలో చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధికి చర్యలు**

మన చారిత్రాత్మక వారసత్వ సంపద వృద్ధిలో భాగంగా ఉదయగిరి హిల్ ఫోర్ట్, నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 36.50 కోట్లు, ఉదయగిరిలోని రంగనాయకుల దేవాలయం అభివృద్ధికి 13.25 కోట్లు, శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధికి 2.45 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. బుచ్చి రెడ్డి పాలెం వద్ద కురుగుండ కనిగిరి రిజర్వాయర్ పర్యాటక కేంద్రం అభివృద్ధి కోసం 22.23 కోట్లు పెంచలకోనలోని రామాయణ, మహాభారత ఘట్టమైన చారిత్రాత్మక పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని కశ్యప్ మహర్షి నిర్మించారని, సప్త ఋషులు యజ్ఞం చేసిన ప్రాంతంగా చెప్పబడుతున్న ఈ దేవాలయం అభివృద్ధి కోసం 20.62 కోట్లతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో జిల్లాలో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి పనులు మొదలుపెట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ నరసింహారావు, జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సభ్యులు పెనుబల్లి కృష్ణచైతన్య, సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఇందుకూరుపేట తహశీల్దార్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జిల్లా అరటి రైతును ఆదుకోండి:





నరేన్ రామాంజులరెడ్డి

**చింతకొమ్మదిన్నె మండలం ప్రజాజ్యోతి నవంబర్ 25** గుడాలపల్లెలో అకాల వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న అరటి పంటలను కమలాపురం వైయస్సార్ సీపీ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి కూటమి ప్రభుత్వం రైతాంగంపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ చెప్పారు: అకాల వర్షాలతో అరటి రైతు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నా, కూటమి ప్రభుత్వం రైతును ఆదుకోవడంలో పూర్తిగా అలసత్వం ప్రదర్శిస్తోంది. వ్యవసాయం దండగ అనే మాట రైతుల నోటితో రానివ్వడమే చంద్రబాబు కల అయితే, ఆ దిశగానే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. అనిశ్చితులు, ఒడిదుడుకులు ఎక్కువగా ఉండే రంగం వ్యవసాయం. ఇలాంటి సమయంలో ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం అత్యంత కీలకం. ప్రస్తుతం కూటమి పాలనలో రైతు ప్రయోజనాలనే కాదు, కనీస నష్టపరిహార చర్యలు కూడా తీసుకోవడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో 'రైతు భరోసా', 'రైతు భరోసా కేంద్రాలు', సబ్సిడీలు, సున్నా వడ్డీ రుణాలు, ఈక్రాప్ ఇన్సూరెన్స్ వంటి పథకాల ద్వారా రైతుకు నిజమైన అండ అందించామని గుర్తు చేశారు. ఇదే గుడాలపల్లెలో గతంలో అకాల గాలివానతో అరటి పంట నష్టపోయినప్పుడు నెలరోజుల్లో సాయం అందించామని తెలిపారు. ప్రస్తుతం కూటమి పాలనలో పంట నష్టపోతే కొనుగోలుదారులు లేక, కోల్డ్ స్టోరేజీలు లేక, అధికారులు పంటను పరిశీలించటానికి కూడా రాకపోవడం దారుణమన్నారు. పంట నష్టంపై ఇప్పటికీ ఈక్రాపింగ్ నమోదు చేయకపోవడం రైతులకు మరో దెబ్బ అన్నారు. రైతులకు వైసీపీ అండగా వ్యవసాయం వర్ధిల్లాలంటే, రైతు బ్రతికి బట్టకట్టాలంటే కూటమి ప్రభుత్వం తమ నిర్లక్ష్యాన్ని విడిచిపెట్టాలని కోరారు. ప్రభుత్వం సాయం అందించే వరకు వైసీపీ ప్రతి రైతుకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గతంలో చీని, మామిడి, టమోటా, ఉల్లి, మిర్చి రైతులకు ఎలా అండగా నిలిచామో, ఇప్పుడూ అరటి రైతులకు అదే విధంగా సహాయం అందిస్తామని తెలిపారు. పంట నష్టంపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలి ఒక్క కమలాపురం నియోజకవర్గంలోనే 350 ఎకరాల్లో అరటి పంట నష్టం జరిగినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే సాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతు ఓటు వేసిన కృతజ్ఞతకైనా ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు

# సర్దార్ పటేల్ సేవలు నిత్య స్మరణీయం..

.మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ ఏ150 ఏకతా పాదయాత్ర



**గుంతకల్లు నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ ఏ150 ఐక్యత ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ మార్చ్ పాదయాత్ర ను గుంతకల్ నందు ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, సి ఐ మనోహర్,ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్, మోండ్ల కేశవ, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్,జయ మరుతి,ఎస్సార్ ఎడ్యూకేష నల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్,రాయల్ రంగా పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజ లి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడు తూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హోమ్ మంత్రి భారత దేశాన్ని ఉక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదిన వారోత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా సర్దార్ ఏ150 ఐక్యత ర్యాలీ పాదయాత్ర ను నిర్వహిం చడం జరుగుతుంది అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు 150 సంవత్సరా లు పూర్తి అయినా కూడా ఇప్పటికి భారతవని గుర్తు పెట్టుకుంటుంది అంటే అది కేవలం అయన మన భారత దేశానికి చేసిన కృషి సేవలు అని పేర్కొన్నారు అలాగే సర్దార్ పటేల్ గారు 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశం ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారని పేర్కొన్నారు, ఆయన సూచించిన అడుగు జాడలు మన యువత పయ నించి వికసిత్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ కోసం కృషిచేసి 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదే శాన్ని నిలపడంలో ప్రతి ఒక్క యువత కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం భారతదేశం కనుక ప్రతి ఒక్క యువత దేశ భవిష్యత్తును తమ భుజస్కం దాలపై వేసుకొని దేశభక్తి , మన దేశం మన గర్వం అనే నినాదం తో ప్రజలలో దేశభక్తిని కలిగిం చాలి అని పేర్కొన్నారు. తదుపరి జెండా ఊపి సర్దార్ఏ 150 ఐక్యత ర్యాలీని ప్రారంభిం చారు ఈ ర్యాలీలో దాదాపు 1000 మంది యువత పాల్గొని జాతీయ జెండాను చేత పట్టుకుని దేశ భక్తి నినాదాలతో బీరప్ప గుడి సర్కిల్ నుంచి ఆర్.టి.సి బస్టాండ్, మీదుగా ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా రావడం జరిగింది. ఎన్ టి ఆర్ సర్కిల్ లో యువత అంతా కలిసి ఐక్యత ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి డిగ్రీ కాళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య,ఆ నలుగురు సేవా సమితి సభ్యులు చక్రి,ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్ రాయల్ మరియు మహేంద్ర, గోపి, అధ్యాపకులు, మై భారత్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ సి సి కాడేట్స్, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులను కూటమి మోసం చేసింది..

ఎవైసీపీ నేత మురళి రాజు





**పశ్చిమ గోదావరి జిల్లా నవంబర్ 25 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు అన్నారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్ అధ్యక్షతన వైసీపీ ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా,మాజీ మంత్రి తణుకు నియోజకవర్గ ఇన్చార్జ్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ పార్టీ లో యువజన విభాగం నాయకులు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో యువకులను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ం విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలి.. ప్రధానంగా విద్యార్థులకు సంబంధించిన అంశాలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పోరాడేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని యువజన విభాగం నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగ భృతి, నిరుద్యోగం వంటి వాటిపై పూర్తి స్థాయి అధ్యయనం చేసి ఆందోళన చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు

పర్యాటక ప్రదేశాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల కల్పన

పర్యాటకరంగ అభివృద్ధితోనే జిల్లా అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

**నెల్లూరు, నవంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, చారిత్రాత్మకంగా పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకుని, పర్యాటక ప్రదేశాలను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పర్యాటకశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం నెల్లూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో లంకా దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధనలో పర్యాటకరంగం అభివృద్ధిని కీలక భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాస్కీ వంటి పథకాల ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తూ వికసిత్ భారత్ కోసం సంకల్పిస్తున్నారని చెప్పారు. జిల్లాలో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి సాధించడం ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచవచ్చన్నారు.

**మైపాడు బీచ్ అభివృద్ధికి 77 లక్షలతో ప్రణాళికలు**

ఆధునిక హంగులతో సముద్ర తీరప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవకాశాలు జిల్లాకు ఉన్నాయన్న లంకా దినకర్, మైపాడు బీచ్ పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం ఉన్నా అరకొర మౌలిక సదుపాయాల వల్ల పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. మైపాడు బీచ్ వద్ద ముందస్తుగా ఇప్పుడున్న సదుపాయాల ఆధునీకరణకు 77 లక్షల రూపాయలు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారని చెప్పారు. పెన్నా నది ఒడ్డున నెల్లూరు పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో పల్లిపాడు వద్ద " పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం అభివృద్ధి పనులకు 26.04 కోట్లతో డిపిఆర్ తయారు చేసినట్లు చెప్పారు. బకింగ్‌హామ్ కెనాల్ అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు చెప్పారు. దీంతో సముద్రంతో కనెక్టివిటీ కలిగి పర్యాటకులు ఆకర్షితులవుతారని చెప్పారు.

**ఉదయగిరిలో చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధికి చర్యలు**

మన చారిత్రాత్మక వారసత్వ సంపద వృద్ధిలో భాగంగా ఉదయగిరి హిల్ ఫోర్ట్, నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 36.50 కోట్లు, ఉదయగిరిలోని రంగనాయకుల దేవాలయం అభివృద్ధికి 13.25 కోట్లు, శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధికి 2.45 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. బుచ్చి రెడ్డి పాలెం వద్ద కురుగుండ కనిగిరి రిజర్వాయర్ పర్యాటక కేంద్రం అభివృద్ధి కోసం 22.23 కోట్లు పెంచలకోనలోని రామాయణ, మహాభారత ఘట్టమైన చారిత్రాత్మక పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని కశ్యప్ మహర్షి నిర్మించారని, సప్త ఋషులు యజ్ఞం చేసిన ప్రాంతంగా చెప్పబడుతున్న ఈ దేవాలయం అభివృద్ధి కోసం 20.62 కోట్లతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారుచేసినట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో జిల్లాలో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి పనులు మొదలుపెట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ నరసింహారావు, జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సభ్యులు పెనుబల్లి కృష్ణచైతన్య, సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఇందుకూరుపేట తహశీల్దార్ మురళీ తదితరులు పాల్గొన్నారు.


## మహిళ భద్రత పై అవగాహన సదస్సు



**ఆదోని నవంబర్ 25(ప్రజా జ్యోతి ):**కర్నూలు మరియు ఆదోని గారి ఆదేశాలు మేరకు పెద్దహరివనం గ్రామంలో మహిళల భద్రత పై మరియు మహిళా లపై జరిగే నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఆదోని రూరల్ సి ఐ.నల్లప్ప, ఏపీఎం కేసీ వీరన్న , ఎస్సై మహేష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంలో రైతుకి తొలి ప్రాధాన్యత

. సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు



**తాళ్లపూడి, నవంబర్ 25 ,ప్రజాజ్యోతి న్యూస్** రైతన్న సేవలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఇంటింట ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న నిధులు మరియు సబ్సిడీ పై రైతులకు అందించే వ్యవసాయ పనిముట్లు అలాగే రైతులకు అందిస్తున్న గిట్టుబాటు ధర మరియు ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రైతు క్షేమమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం అని తాడిపూడి గ్రామంలో 338 మంది రైతులకు 7000 రూపాయలు చొప్పున రైతులు ఖాతాలోకి నగదును జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు సిద్ధన రాధాకృష్ణ, తిరుమల శెట్టి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ వివిఎ మరియు రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**ప్రజా జ్యోతి ఆలూరు** ఆలూరు నియోజకవర్గం మొలగవల్లి గ్రామ వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవంలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర వాల్మీకీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఈ కార్యక్రమంలో మలగవెల్లి గ్రామ ప్రజలు వాల్మీకి సోదరులు టిడిపి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com